
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 199 | ది. 11-10-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏపీకి రూ.7,211 కోట్లు, తెలంగాణకి రూ.3,745 కోట్లు



**అమరావతి, అక్టోబరు 10 (వార్తాప్రభ) :** అక్టోబర్ నెలకు గాను రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాను కేంద్రం విడుదల చేసింది. అడ్వాన్స్ ఇనిస్టాల్మెంట్ రూ.89,086 కోట్లు తో కలిపి మొత్తం రూ.1,78,173 కోట్లు ను పంపిణీ చేసింది. అత్యధికంగా ఉత్తర ప్రదేశ్ కి రూ.31,962కోట్లు, బిహార్ కు రూ.17,921కోట్లు, మధ్య ప్రదేశ్ కు రూ.13,987 కోట్లు అందించింది. ఇక ఏపీకి రూ.7,211కోట్లు, తెలంగాణకి రూ.3,745కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్ ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాల మూల ధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి ఈ సాయాన్ని అందించినట్లు పేర్కొంది.

# రతన్ టాటా మృతి పట్ల ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం

**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయనను కలిసిన సందర్భాలను ప్రధాని గుర్తు చేసుకున్నారు.

**రతన్ టాటా అసాధారణమైన వ్యక్తి: ప్రధాని మోదీ**

"రతన్ టాటాజీ దూరదృష్టి గల వ్యాపార నాయకుడు, దయగల ఆత్మ, అసాధారణమైన వ్యక్తి. అతను భారతదేశంలోని పురాతన, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వాన్ని అందించారు. ఆయన వినయం, దయ, మన సమాజాన్ని మెరుగుపరచాలనే అచంచలమైన నిబద్ధతకు కృతజ్ఞతలు. చాలా మందికి ఆయన ఆప్తుడయ్యారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అలాగే తాను గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలోనూ రతన్ టాటాను కలిసిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

**నిజమైన మానవతావాదిని కోల్పోయాం: చంద్రబాబు**

"రతన్ టాటా మాదిరి దార్శనికత, చిత్తశుద్ధితో ఈ ప్రపంచంపై చిరస్థాయి ముద్ర వేసిన వారు చాలా తక్కువ మంది ఉన్నారు. ఈ రోజు మనం కేవలం ఒక వ్యాపార టైకూన్‌నే కాదు, నిజమైన మానవతావాదిని కోల్పోయాం. ఈరోజు ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ, పరిశ్రమ, దాతృత్వం విషయంలో తరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిచ్చే, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశేషమైన సహకారాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. ఆయన ప్రియమైన వారికి, టాటా గ్రూప్‌కు ప్రగాఢ సానుభూతి" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

**ఆయన స్ఫూర్తి మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది: తెలంగాణ సీఎం**

"భారతదేశపు గొప్ప పారిశ్రామికవేత్తలలో ఒకరైన రతన్ టాటా మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసినట్లు తెలంగాణ సీఎంఓ ట్వీట్ చేసింది. భారతదేశ కార్పొరేట్ ప్రపంచంలో దూరదృష్టి గల నాయకుడు, మానవతావాది. టాటా జీవితం వినయం, విజయంతో కూడిన అసాధారణ ప్రయాణం. ఆయన అసాధారణ నాయకత్వంలో టాటా బ్రాండ్ అసమానమైన ఎత్తులకు ఎదిగింది. ప్రతి భారతీయుడుని గర్వంతో నింపింది. భారతదేశాన్ని ప్రపంచ పారిశ్రామిక శక్తిగా మార్చడంలో ఆయన చేసిన సాటిలేని కృషి చెరగని ముద్ర వేసింది. రతన్ టాటా వ్యాపార శ్రేష్ఠత, అచంచలమైన నీతి, సామాజిక నిబద్ధత అనేవి రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయి. ఆయన మరణంతో భారతదేశం ఒక గొప్ప పారిశ్రామికవేత్తను మాత్రమే కాకుండా నిజమైన సేవా స్ఫూర్తిని, సమగ్రతను మూర్తీభవించిన ప్రియమైన కుమారుడిని కోల్పోయింది. ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరు. టాటా కుటుంబానికి మరియు ఈ అపారమైన నష్టానికి సంతాపం వ్యక్తం చేస్తున్న అసంఖ్యాక భారతీయులకు ముఖ్యమంత్రి తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నారు. రతన్ టాటా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన స్ఫూర్తి మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది" అని తెలంగాణ సీఎంఓ తన ట్వీట్‌లో పేర్కొంది.



**నమ్మలేకపోతున్నా..: ఆనంద్ మహీంద్రా**

పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా.. 'రతన్ టాటా లేకపోవడాన్ని నేను అంగీకరించలేను' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. "భారతదేశ ఆర్థిక వ్యవస్థ చారిత్రాత్మక పురోగతికి చేరువలో ఉంది. మనం ఈవేళ వున్న స్థితికి రతన్ జీవితం, ఆయన కృషి చాలా పెద్ద సహకారం అందించాయి. అందువల్ల, ఈ సమయంలో ఆయన మార్గదర్శకత్వం మరింత అమూల్యమైంది. ఆయన నిష్క్రమణ తర్వాత, మనం చేయగలిగేదల్లా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే. మహోన్నతుడికి వీడ్కోలు. మిమ్మల్ని మరిచిపోలేము. ఎందుకంటే లెజెండ్స్ ఎప్పటికీ గతించరు... ఓం శాంతి" అని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

**గడియారం టిక్ మనడం ఆగిపోయింది: హర్ష గోయెంకా**

"గడియారం టిక్ మనడం ఆగిపోయింది. రతన్ టాటా సమగ్రత, నైతిక నాయకత్వం, దాతృత్వానికి ఒక వెలుగు వెలిగారు. ఆయన వ్యాపారంలోనూ, వెలుపలి ప్రపంచంలోనూ చెరగని ముద్ర వేశారు. ఆయన మన జ్ఞాపకాలలో ఎప్పటికీ చిరస్మరణీయంగానే ఉంటారు" అంటూ హర్ష గోయెంకా సంతాపం వ్యక్తం చేశారు.



పద్మవిభూషణ్ శ్రీ రతన్ టాటా పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్

–అమరావతి, అక్టోబరు 10 (వార్తాప్రభ) :

# మైసూరవారిపల్లికి..... ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం

- రూ. 60 లక్షలు సొంత నిధులు వెచ్చించి పాఠశాలకు ఎకరం ఆట స్థలం కొనుగోలు
- స్థలాన్ని మైసూరవారిపల్లి పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన పవన్ కళ్యాణ్





**కడప,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** 'బలమైన శరీరం ఉంటేనే.. బలమైన మనస్సు ఉంటుంది. బలమైన దేహదారుఢ్యం ఉంటేనే మానసికంగా మెరికల్లాంటి భావి తరాలు తయారవుతాయి. అలాంటి వారే దేశ సంపద అవుతారు. అయితే మెరికల్లాంటి భావితరాలను తయారు చేయడానికి అవసరం అయిన ఆట స్థలాలు పాఠశాలల్లో అందుబాటులో లేవు. మైసూరవారిపల్లి గ్రామ సభకు వెళ్లిన సందర్భంలో అక్కడ పాఠశాలకు ఆట స్థలం లేదన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు నా దృష్టికి తీసుకువచ్చారు. దసరాలోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని మాటిచ్చాను. ఇచ్చిన మాట మేరకు నా సొంత ట్రస్ట్ నుంచి రూ. 60 లక్షలు ఖర్చు చేసి మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం కొనుగోలు చేసి ఇచ్చినట్టు' రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియచేశారు. మైసూరవారిపల్లిలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆట స్థలాలు లేని పాఠశాలల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించి ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే ప్రక్రియకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. బుధవారం రాత్రి మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అందజేశారు. పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి రూ. 60 లక్షలు వెచ్చించి పాఠశాలకు సమీపంలో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని మైసూరవారిపల్లి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించిన సందర్భంగా మైసూరవారిపల్లి గ్రామ సభలో స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సభలో ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆట స్థలానికి భూమి కేటాయించాలని వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఎంతో కొంత ప్రభుత్వ భూమి ఉంటుంది కదా కేటాయించవచ్చు అనుకుంటే మైసూరవారిపల్లికి సెంటు ప్రభుత్వ భూమి కూడా లేదు అని తెలిసింది. ప్రతి ఒక్కరు మన పిల్లలు దృఢంగా తయారు కావాలి. చదువుకోవాలి. మానసికంగా ఎదగాలి అని కోరుకుంటాము. పాఠశాలల్లో పరిస్థితులు చూస్తే అగ్గిపెట్టె ల్లాంటి గదుల్లో పెట్టేస్తాం. ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేక పిల్లలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. నేను రాజకీయాల్లోకి రాక ముందే ప్రజలకు ఏదైనా చేద్దామన్న ఉద్దేశంతో ఎన్జీవోగా 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' పేరిట ఓ ట్రస్టు మొదలు పెట్టాను. అవసరం ఉన్న చోట చదువుకునే విద్యార్థులకు సాయం చేయడం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం దాని ఉద్దేశం. ఎంతో మంది చదువులకు సాయం చేసినా బయటకి చెప్పుకోవడం అలవాటు లేదు. అయితే మైసూరవారిపల్లి పాఠశాల కోసం స్థలం అడిగితే

- 7లో

# పద్మ విభూషణ్ "రతన్ టాటా"కు క్యాబినెట్ నివాళి

- రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** దిగ్గజ వ్యాపార వేత్త రతన్ టాటా మృతికి ఎపి క్యాబినెట్ సంతాపం తెలిపింది. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్ ను సృష్టించారని ముఖ్యమంత్రి కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా...ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మవిభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటని ముఖ్య మంత్రి వ్యాఖ్యానించారు. రతన్ టాటా మృతికి సంతాపంగా క్యాబినెట్ రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. రతన్ టాటా చిత్ర పటానికి పూలు వేసి ముఖ్యమంత్రి, మంత్రులు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముంబై బయలుదేరి వెళ్లారు.

# తెలంగాణలో ఉన్న ఆంధ్ర అధికారులు ఏపీకి వెళ్లండి

**న్యూ ఢిల్లీ ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారులు వెంటనే స్వరాష్ట్రం లో రిపోర్ట్ చేయాలని కేంద్రం ఆదేశించింది . ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారుల పేరిట లేఖలను రాస్తూ వాటి కాపీలను రెండు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కేంద్రం పంపించింది. ఆ అధికారులలో వాకాటి కరుణ (ఐఏఎస్, 2004),రోనాల్డ్ రాస్, (ఐఏఎస్, 2006), వాణీప్రసాద్ (ఐఏఎస్, 1995),ఆమ్రపాలి కాట (ఐఏఎస్, 2010) ప్రశాంతి, (నవంబర్ రిటైర్, 2009), అంజన్ కుమార్, (ఐపీఎస్, 1990),అభిలాష బిస్త్, (ఐపీఎస్, 1994),అభిషేక్ మహంతి( ఐపీఎస్, 2011) ఉన్నారు. అదే విధంగా ఏపీలో కొనసాగాలని కోరిన ఐఏఎస్?లకు నో చెప్పిన కేంద్రం. ఐదుగురు ఐఏఎస్?లను రిలీవ్ చేసిన కేంద్రం.. ఐఏఎస్?లు రావత్, అనంత్?రామ్, సృజన్, శివశంకర్, హరికిరణ్ లు ఈ నెల16లోగా ఇరు రాష్ట్రాల అధికారులు చేరాలనీ కేంద్రం ఆదేశించింది.

# రాష్ట్ర పండగగా వాల్మీకి జయంతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశం
- అన్ని జిల్లాలోనూ...కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహణ
- రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో పకడ్బందీగా నిర్వహించాలన్న మంత్రి సవిత



**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ఈ నెల 17వ తేదీన వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. అన్న జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో వాల్మీకి జయంతిని నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టంచేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, ఆ శాఖాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా, అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబనాయుడు ఆదేశించారన్నారు. సీఎం ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయంతి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ ను మంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో వాల్మీకి జయంతిని అనంతపురంలో అదే రోజు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు భారీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆనందోత్సవాల నడుమ వాల్మీకి జయంతి నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ మాట్లాడుతూ, వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయనున్నట్లు తెలిపారు.

# వైద్య సిబ్బంది పనివేళలు పాటించకపోవడంపై మంత్రి ఆగ్రహం

- పర్యవేక్షణ లోపాన్ని సవరించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- ఉన్నత స్థాయిలో పర్యవేక్షణ బాధ్యతను వైద్య ఆరోగ్య శాఖలోని హెచ్వోడీలకు అప్పగించిన మంత్రి
- హాజరు నమోదు చేసేందుకు రూపొందించిన యాప్ లను మరింత పటిష్టం చేయాలి
- పనివేళలు పాటించని సిబ్బందికి ఆటోమేటిక్ గా సమాచారం, షోకాజ్ నోటీసు జారీ చేయబడాలి
- పనివేళల పట్ల క్రమశిక్షణపై మూడు గంటల పాటు ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష



**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది నిర్ణీత పనివేళలు పాటించకపోవడంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై గురువారం సాయంత్రం మూడు గంటలకు పైగా మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతో లోతుగా సమీక్షించారు. పనివేళల పట్ల నెలకొన్న క్రమశిక్షణా రాహిత్యం, దానిని అరికట్టేందుకు ప్రస్తుతం వివిధ స్థాయిల్లో చేపడుతున్న చర్యలు, పరిస్థితిని మెరుగుపర్చేందుకు మున్ముందు చేపట్టాల్సిన చర్యల గురించి వివరంగా చర్చించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, వివిధ శాఖాధిపతులు సమీక్షలో పాల్గొన్నారు. ఎక్కువ మంది క్రమశిక్షణ పాటిస్తున్నా కొంత మంది సిబ్బంది పనివేళలను ఉల్లంఘిస్తుండడంతో ప్రజారోగ్య వ్యవస్థకు చెడ్డ పేరు వస్తోందని మంత్రి అన్నారు. వైద్యులు, ఇతర సిబ్బంది ఆలస్యంగా విధులకు రావడం, నిర్ణీత సమయానికంటే ముందే నిష్క్రమించడంపై ప్రసార మాధ్యమాల్లో తరచుగా వస్తున్న వార్తలు తనను ఆవేదనకు గురిచేస్తున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో లేకపోతే వారెంతో ఇబ్బందులకు గురవుతారని, కనుక అందరూ పనివేళలను పాటించేలా తగు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి అత్యున్నత ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రులు వరకు వైద్యులు, సహాయక సిబ్బంది హాజరుపై పర్యవేక్షణ జరుగుతున్న తీరును చర్చించి ప్రస్తుత వ్యవస్థలో లోపాల్ని గమనించారు. హాజరును దినవారీగా పరిశీలించి నిర్ణీత వేళల మేరకు విధులకు హాజరు కాని సిబ్బందిపై పటిష్టమైన పర్యవేక్షణ లేకపోతే ప్రభుత్వాసుపత్రులకు వచ్చే లక్షలాది ప్రజలకు తీవ్ర అన్యాయం చేసినవారమవుతామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళ వెలిబుచ్చారు. క్రమశిక్షణ తప్పితే తగు కఠిన చర్యలు తీసుకోబడతాయన్న ఆలోచన ,భయం సిబ్బందిలో లేకపోతే పరిస్థితిలో మార్పు రాదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో హాజరు విషయంలో నిత్య పర్యవేక్షణ చేయడం కోసం ఆ బాధ్యతను మంత్రి సత్యకుమార్ యాదవ్ మంత్రిత్వ శాఖలోని వివిధ శాఖాధిపతులకు అప్పగించి, వీలైనంత త్వరలో మార్పు తెచ్చేందుకు తగు చర్యల్ని చేపట్టాలని ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎస్ విధానంలో వైద్య సిబ్బంది తమ హాజరును నమోదు చేయడానికి రూపొందించబడిన యాప్‌ను మంత్రి నిశితంగా పరిశీలించారు. ఈ యాప్ యొక్క ప్రయోజనాన్ని, దాన్ని పర్యవేక్షణ

- 7లో

**వార్తాప్రభ - పంచాంగం**

**11-10-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : అష్టమి ప. 12.07 వరకు

నక్షత్రం : ఉత్తరాషాఢ 05.25 వరకు

వర్జ్యం : 10.34 నుండి 12.03 వరకు

దుర్ముహూర్తం : 08.19 నుండి 09.06 వరకు

రాహుకాలం : 03.00 నుండి 4.28 వరకు

మంచి సమయం : 23.05 నుండి 00.40 వరకు అక్టోబర్ 12 వరకు

సూర్యోదయం : 5.55 కి

సూర్యాస్తమయం : 5.45 కి

# సీఎంఆర్ఎఫ్ కు రూ.3.50 లక్షల విరాళం

● సీఎం చంద్రబాబుకు అందజేసిన మంత్రి సవిత



**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం పెనుకొండ నియోజక వర్గ దాతలు అందజేసిన రూ.3.50 లక్షలను సీఎంఆర్ఎఫ్ కు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అందజేశారు. ఈ మేరకు గురువారం మంత్రిమండలి సమావేశం అనంతరం సీఎం చంద్రబాబునాయుడుకు మంత్రి చెక్ లను అందజేశారు. పెనుకొండ పట్టణానికి చెందిన ప్రగతి, రేవతి, బాబా ఫక్రుద్దీన్, దాదా పీర్, బాబా మహిళా గ్రామ సమాఖ్యల్లోని సభ్యులు అందజేసిన రూ.1.50 లక్షలు, బూదిలి గ్రామానికి చెందిన భ్రమరాంభిక మహిళా సంఘ సభ్యులు ఇచ్చిన రూ.50 వేలు, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ రూ.లక్ష, పరిగి మండలకేంద్రానికి చెందిన ఇటుక బట్టీ యజమానులు రూ.50 వేలు... ఇలా మొత్తం రూ.3.50 లక్షలను సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ...విజయవాడ వరద బాధితులను ఆదుకోడానికి ముందుకొచ్చిన పెనుకొండ నియోజక వర్గానికి చెందిన దాతలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరికొందరు దాతలు బాధితులను ఆదుకోడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రతన్ టాటా పార్దివ దేహానికి నివాళులర్పించిన కేశినేని నాని



**విజయవాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** కేశినేని నాని కుటుంబానికి అత్యంత ఆప్తులు, గురు సమానులు, పద్మవిభూషణ్,ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ ఛైర్మన్ రతన్ టాటా పార్దివ దేహానికి ముంబైలోని నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ గ్రౌండ్స్ (NCPA) నందు కేశినేని శ్రీనివాస్(నాని), కుమార్తె కేశినేని శ్వేతలు పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం రతన్ టాటా కుటుంబ సభ్యులు,టాటా గ్రూప్స్ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# రతన్ టాటా మృతికి శ్రద్ధాంజలి ఘటించిన రెడ్ క్రాస్ సొసైటీ



**నందిగామ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రఖ్యాత పారిశ్రామికవేత్త టాటా రతన్ బాబా చిత్రపటానికి గురువారం రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ సభ్యులు పారేపల్లి సాయి మాట్లాడుతూ ప్రభుత్వాలకు ధీటుగా ప్రజాసేవను చేయడమే కాకుండా కోట్లాది రూపాయలను ఆదాయ పన్నును చెల్లిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచిన రతన్ టాటా మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలగజేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశే మల్లికార్జునరావు,నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య, అఖిలభారత ఎన్టీఆర్ సంఘ ఉపాధ్యక్షులు వడ్డెల్లి సాంబశివరావు తదితర రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల చారిత్రక పర్యటన





**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర విద్యార్థులు అమరావతి, ఉండవల్లి గుహలకు చారిత్రక పర్యటనను చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతి నిర్వహించారు. అమరావతిలోని మ్యూజియంలోని వివిధ చారిత్రక అంశాలను విద్యార్థులకు వివరించారు. సుదూర ప్రాంతాల నుండి తెల్లపాలరాతిని సేకరించి అమరావతి శిల్పకళారీతి అనే అద్భుతమైన శిల్ప కళారీతిని ఆవిష్కరించారని, ప్రత్యేకించి బుద్ధకళారీతులను దేశీ రీతులలో రూపొందించారని తెలిపారు. అశోకుని శాసనాలు ప్రాకృత లిపిలో ఉన్నావాటిని, మూపురం కలిగిన ఎద్దుశిల్పం, శాతవాహనుల కాలంనాటి పంచ్ మార్క్ నాణేలు, ఇక్ష్వాకు వంశరాజు వీరపురుష దత్తుడు శివలింగాన్ని కాలితో తన్ని బౌద్ధాన్ని ఆదరించిన వైనాన్ని శిల్పంగా చెక్కిన ఉదంతాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం మహాచైత్యాన్ని, అమరలింగేశ్వర ఆలయాలన్ని సందర్శించి ఆయావిశేషాలను తెలుసుకున్నారు. ఉండవల్లి గుహలను, వాటి చారిత్రక అంశాలను అధ్యయనం చేసి ముగించారు. విద్యార్థులు ఆషియా పర్వీన్, రూప, రోహిణి, కల్యాణి, మణికంఠ, సాయికిరణ్ తదితరులు ఈ పర్యటన పట్ల ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ తమ చరిత్ర అధ్యాపకురాలు లీలావతి స్వంత ఖర్చులతో తామందరినీ ఈ పర్యటనకు తీసుకువెళ్ళి చరిత్రపట్ల తమకు ఎంతో అవగాహన కలిగించినందుకు సంతోషాన్ని వ్యక్తంచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు డీవీఈవో సత్యన్నారాయణ రెడ్డి చరిత్ర అధ్యాపకురాలు లీలావతి ని అభినందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక పర్యటనలు విద్యర్థులకు ప్రత్యక్ష అవగాహన, ఆసక్తిని పెంచి మంచి ఫలితాలు పరీక్షలలో సాధించడానికి దోహదం చేస్తాయని తెలిపారు. ఆయనకు విద్యర్థులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# పౌరసరఫరాల శాఖ తీరుపై ఎమ్మెల్యే వనమాడి అసహనం

● అధికారులు ద్వారంపూడికి తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శ



**కాకినాడ, అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పౌరసరఫరాల శాఖ చెందిన అధికారులు నిర్వహిస్తున్న తీరుపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అసహనం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్ ఏరియాలో ఐదు సార్టెక్స్ మిల్లులకు 15 రోజుల క్రితం అక్కడ కార్యకలాపాలు ఆపాలంటూ నోటీసులను పౌర సరఫరాల అధికారులు ఇచ్చినట్లు చెప్పారు. ఐదు మిల్లులు కార్యకలాపాలు ఆపివేయగా ఈ ఐదు మిల్లులుపై సుమారు 5వేల మంది వరకు కుటుంబ సభ్యులు జీవిస్తున్నారన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా ఇదే ఏరియాలో శ్రీ చిత్ర ఆగ్రో ఎక్స్పోర్ట్ మిల్లు తీసుకున్న నోటీసులను పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా మిల్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ మిల్లు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారిదని చెప్పారు. గురువారం ఎమ్మెల్యే వనమాడి ఆ మిల్లులో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఆపై విషయాలను వివరించారు. కాకినాడలో పౌరసరఫరాల అధికారుల తీరు సరిగా లేదని ఇంకా వారు వైకాపా నేతల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని వీరిపై ఫిర్యాదు చేయనున్నట్లు వనమాడి చెప్పారు.

# టాటా ట్రస్ట్ ద్వారా ఆరోగ్య సేవలందించిన మహానుభావుడు రతన్ టాటా

● రతన్ టాటా కు నివాళులర్పించిన భాజపా నాయకులు



**నందిగామ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** దేశభక్తుడు,ప్రజలకు ఎనలేని సేవలు అందించి లక్షలాదిమందికి ఉపాధి కల్పించి,టాటా ట్రస్ట్ ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదించిన మహానుభావుడు రతన్ టాటా కాలం చేయడం చాలా దురదృష్టకరమని నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య అన్నారు. గురువారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సీతారామయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ,జిల్లా బీసీ మోర్చా ఎర్రోళ్ల లక్ష్మణ్, చందర్లపాడు మండల అధ్యక్షుడు గుప్తా బాలకృష్ణ మరియు నాయకులు మారం సత్యనారాయణ, శివ,డాక్టర్ నవీన్, వెంకట్రావులు పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను, వివాద్ సే విశ్వాస్ పథక అవగాహనా సదస్సు

● దేశ ఆర్థికాభివృద్ధికి ఆదాయపు చెల్లించే వారే ముఖ్యులు

● వివాద్ సే విశ్వాస్ పథకం ఆదాయపు పన్ను వివాదాలు పరిష్కరిస్తుంది



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ఆదాయపు పన్ను చెల్లించేవారు దేశ ఆర్థికాభవృద్ధికి,పరిపాలనకు ముఖ్యులని ఆదాయపు పన్ను ప్రధాన కమీషనరు విశాఖపట్నం బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా భవనం కాకినాడ యందు ఆదాయ పన్ను శాఖ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా,కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదాయం పన్నులు,వివాద్ సే విశ్వాస్ పథకం-2024 పై అవగాహన సదస్సును గురువారం నాడు నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతికి సమావేశం సంతాపం తెలియజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదాయపు పన్ను ప్రధాన కమీషనరు విశాఖపట్నం బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను చెల్లింపు మరియు రిఫండ్ విషయంలోచోటు చేసుకొంటున్న సమస్యల గురించి చర్చించి అవగాహన కల్గించిరి ఆదాయపు పన్ను చెల్లిపులో చట్టపరమైన వివాదాలు ఎదుర్కొంటున్న వారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివాద్ సే విశ్వా స్పథకం ద్వారా పరిష్కారం పొందవచ్చని తెల్పిరి. 2024-25 ఆదాయపు పన్ను చెల్లింపు విధానాలలో వచ్చే మార్పులను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి అద్యక్షుత వహించిన చార్టెడ్ అకౌంటెంట్స్ చైర్మన్ పి.అనురాధ కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి అవగాహనా సదస్సులు వలన ఆదాయపు పన్ను చెల్లింపులోని లోపాలను సరిదిద్దవచ్చని అన్నారు. ఆదాయపు పన్ను సంయుక్త అధికారి బి.హేమ భూపాల్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను రిటర్న్ లను సమర్పించే ముందు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా చెల్లింపులను సమర్పించిన పత్రాలను పరిశీలించాలని తెల్పారు. ఫారం 16 సమర్పించడంలో ఆలస్యాన్ని అరికట్టాలని కోరారు.ఆదాయపు పన్ను సహాయ కమీషనరు జి.తిరుపతిరావు మాట్లాడుతూ ఆదాయపు పన్ను రిటర్నులను రూపొందించడంలోను పన్ను చెల్లింపుదార్లకు అవగాహన కల్పించడంలో చార్టెడ్ అకౌంటెంట్స్ ప్రధాన సూత్రదారులని తెల్పారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పాత కొత్త ఆదాయపు పన్ను చెల్లింపు విధానాలను , వివారద్ సే విశ్వాస్ పథకం గురించి 2024-25 నూతన ఆదాయపు పన్ను విధానాలను వివరించి అవగాహన కల్గించి వారి సందేశాలకు సమాధానాలను ఇచ్చారు.విచ్చేసిన అధికారులను సన్మానించి చార్టెడ్ అకౌంటింట్సు తరపున కృతజ్ఞతలు తెల్పారు. ఈ కార్యక్రమంలో SIRC ఎస్ ఐఆర్ సి వైస్ చైర్మన్,కార్యదర్శి పి.ఎస్.ఎన్ మూర్తి, ఎక్స్ అఫిసియో జి.నరేష్ చంద్ర, చార్టెడ్ అకౌంటెంట్స్ వి.రాధ సి.వి.వి గంగారామ్, బి.రవి, 120 మంది చార్టెడ్ అకౌంటెంట్స్ , ఆదాయపు పన్ను అభ్యాసకులు పాల్గొన్నారు.

# అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**గిద్దలూరు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అశోక్ రెడ్డి తోనే సాధ్యమని టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ అన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం గిద్దలూర్ టౌన్ లో టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అశోక్ రెడ్డి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, చల్లగా వర్ధిల్లాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వాలసాని వెంకటేశ్వర్లు ,గుమ్మా శ్రీనివాస్ యాదవ్ పండు పెసల రమంజి ,పల్లా శివ ,సుబ్బారాయుడు ,మౌలాలి , శ్రీను, ప్రభాకర్ , పిక్కిలి శ్రీను ,యకంటి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి గా పూజలు అందుకున్న అమ్మవారు

● పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ అమ్మ భవానీ భక్త బృందం





**కంచికచర్ల,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** దశర నవరాత్రులలో భాగంగా కంచికచర్ల ఫైర్ స్టేషన్ బజారులో శ్రీ అమ్మ భవానీ భక్త బృందం వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మ వారి మండపంలో 8వ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మ భవానీ భక్త బృందం గురువారం నాడు ఫైర్ స్టేషన్ బజారులో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు అమ్మ వారికి విశేష పూజలు కుంకుమార్చనలు అర్చనలు గోత్రనామాలు తో పూజలు నిర్వహిస్తున్నామని, ప్రతి రోజూ పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలు మరియు సాయంత్రం పూట బతుకమ్మ ఆటలు పాటలు పాడుతూ నృత్యం చేస్తూ అమ్మ వారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, మరియు అమ్మ భక్త బృందం సూర్య పల్లి వెంకటేశ్వరావు (హోటల్ పెద్దోడు)గణితి శ్రీనువాసరరావు, పెద్దినేడి లక్ష్మీనారాయణ పెద్దినేడి కాశయ్య ధర్మరాజుల ప్రసాదు, బందారు వెంకటేశ్వరరావు, చెల్లు శ్రీనివాసరావు చెల్లు పెద్ద నరసింహారావు చెల్లు బాబు తోట శివ చెల్లు చిన్న నరసింహారావు బడేటి మళ్లీ, బాదంశెట్టి లింగయ్య, పాలగడ శీను, ముత్తవరపు తిరుమలరావు, ముత్తవరపు శేషు, మాధవరపు శ్రీకాంత్, నాగులు మీరా, మొహిన్నిద్దీన్ తాజుద్దీన్ తోట శంకర్, చెరకు రమేష్, చెరకు ఉష, కాసర్ల శ్రీనివాసరావు, గడిపూడి నాగేశ్వరావు, గద్దల మహేష్, ఎస్ కే భాష, మన్యం వీరబాబు, తదితర కమిటీ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గ అష్టమి మహా అష్టమి వీర అష్టమి ఏదైనా కొలిచే అమ్మ ఒక్కరే



**విస్సన్నపేట,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** దుర్గాష్టమి లేదా మహా అష్టమి అనేది హిందువులు దుర్గాదేవిని పూజిస్తూ జరుపుకునే శరన్నవరాత్రుల పండుగలో 8వ రోజు అని బ్రహ్మ స్వరూపులైన బ్రాహ్మణోత్ములు తెలియజేస్తున్నారు. తూర్పు భారతదేశంలో ఐదు రోజులు పాటు జరిగే దుర్గా పూజ పండుగలో అత్యంత పవిత్రమైన రోజులలో దుర్గా అశత్మి కూడా ఒక్కటి. సాంప్రదాయంగా పండుగను హిందూ గృహాలలో పది రోజులు పాటు జరుపుకుంటారని ఈ పవిత్ర పర్వదినాలు సందర్భంగా హిందువులు ఉపవాసం చేస్తారని కొన్ని ప్రాంతాలలో జానపద నృత్యం గర్భాను ప్రదర్శించేందుకు రంగురంగుల బట్టలు ధరించటానికి ప్రజలు కూడా ఆసక్తిగా ఉంటారని, ఆస్త్రా పూజకు (ఆయుధాల ఆచార ఆరాధన) కూడా ప్రసిద్ధి చెందింది. దుర్గాష్టమి పవిత్ర పర్వదినాన యుద్ధ కళల వినియోగానికి గుర్తుగా ఆయుధపూజకు ప్రాముఖ్యతను ఇస్తారని వీర అష్టమిగా అన్వయించబడిందని వారు తెలియజేశారు. స్థానిక ద్వారకా నగర్ లో దుర్గమ్మ ఆలయ సన్నిధిలో శ్రీ హనుమత్ రామ లక్ష్మణ భరత శత్రుఘ్న ఆయిల్ మిల్ యాజమాన్యానికి చెందిన రాజబాబు దంపతులు, వార్డ్ మెంబర్ సానం సత్యవతి నాగేంద్రం దంపతులు తదితరులు పూజలు నిర్వహించగా వీరితోపాటు కంభంపాటి బద్రీనాథ్ దంపతులు కుక్కడపు చక్రధర్ కుటుంబీకులు పాల్గొన్నారు. దసరా వచ్చిందంటే పిల్లలు పెద్దలు వృద్ధులు అందరూ కూడా ఆనందాన్ని పొందుతారని ఆ ఆనందానికి గల ప్రధాన కారణం అమ్మలు కన్నా అమ్మ ముగ్గురు అమ్మల మూలపుటమ్మ అందరికంటే పెద్దమ్మ ఆదిపరాశక్తి లోకేశ్వరి కనకదుర్గమ్మ గుర్తుకు రావడమేనని అమ్మ అంటే జగన్మాతగా నవదుర్గ స్వరూపిణిగా ఎందరో మహాయోగులు నిరూపిస్తూ వస్తున్నట్లు సృష్టి యందు గల చరాచరా వస్తువులన్నిటియందు మానవాతీతమైన అనిర్వచనమైన అవ్యక్తమైన చైతన్యవంతమైన మనందరికీ తెలియని మరపురాని మరువలేని మధురమైన మహోన్నతమైన శక్తి ఒకటి దాగి ఉంది. ఈ సృష్టి అందుగల నీరు నిప్పు గాలి జ్యోతిర్ మండలంలో మానవ నిర్మితాలైన వాటన్నిటికీ అతీతం అమ్మ శక్తిగా చెప్పుకోవచ్చు. ఆసక్తి లేకుంటే శివుడైనా ఏమీ చేయలేడని శివుని యొక్క శక్తి రూపమే దుర్గాని ఆదిశంకరాచార్యులు వారి అమృత వాక్కులలో పేర్కొన్నారని పురాణాలు చెబుతున్నాయన్నారు. దుర్గమ్మ అమ్మవారు రాత్రి రూపం గలది అని పరమేశ్వరుడు పగలు రూపం కలవాడు అని ఈ దేవిని రాత్రి సమయాలలో అర్చిస్తే సర్వ పాపాలు నాశనం అవుతాయని సమస్త కోరికలు సిద్ధిస్తాయని మత్స్య పురాణం మనకు తెలియజేస్తుందని పండితులు తెలియజేస్తున్నారు.

# ఎస్ సి, ఎస్ టి కేసు కొట్టివేత

**మచిలీపట్నం లీగల్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ఎస్ సి , ఎస్ టి కేసులో విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువు కాకపోవటంతో కేసును కొట్టివేస్తూ మచిలీపట్నం 10వ అదనపు ఎస్ సి, ఎస్ టి జిల్లా కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు వెలువరించారు.దాదాపు ఎనిదెళ్ళ పాటు కొనసాగిన ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.గేదెలు చేనులోకి వచ్చాయని ప్రారంభమైన వాగ్వివాదం నేపథ్యంలో చివరకు 2016లో నందివాడ పోలీసు స్టేషన్ లో ఎస్ సి, ఎస్ టి కేసు నమోదైంది.కేసులో నిందితులుగా నందూరి పాండురంగ మహేశ్వర రావు, సాంబశివరావు, జయలక్ష్మి లను పేర్కొన్నారు.సాక్షుల విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువు కాకపోవటంతో మచిలీపట్నం పదవ అదనపు ఎస్ సి, ఎస్ టి జిల్లా కోర్టు న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించారు.నిందితుల తరుపున మచిలీపట్నానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది వై.వి.నాగభూషణరావు వాదనలు వినిపించారు.

# దోమమందు వల్ల నష్టపోయిన రైతు పొలం పరిశీలించిన శాస్త్రవేత్తలు



**పెడన,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** నాణ్యతలేని దోమ ముందు పిచికారీ చేయడం వల్ల నష్టపోయిన రైతు పొలాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. జింజేరు గ్రామంలో ఈ సంఘటన జరిగింది.ధాన్యం వ్యాపారం చేసే లక్ష్మీనారాయణ వద్ద గోవర్ధన్ రావు అనే రైతు దోమ ముందు కొనుగోలు చేశాడు.అలా కొనుగోలు చేసిన మందును సుమారు 11 ఎకరాలలో రైతు పిచికారి చేశాడు.ఎం టీ యు 1224రకాన్ని రైతు సాగు చేశాడు. అయితే దోమ నివారణ కాకపోగా వరి పంట దెబ్బతింది. రైతు ఈ విషయాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నూరిన్నీసా దృష్టికి తీసుకువచ్చారు. ఆమె ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలకు తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ మనోహరరావు ఆ గ్రామాన్ని సందర్శించి విషయాన్ని వాకబు చేశారు. నివేదికను జిల్లా అధికారులకు అందించనున్నట్లు ఏవో నూరున్నీసా తెలిపారు.నివేదిక వచ్చిన తర్వాత పోయాధికారుల ఆదేశాలు ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలి - సిపిఎం



**వీరులపాడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని ప్రజలను నమ్మబలికి ఓట్లు దండుకున్న ప్రభుత్వం వంద రోజులు పూర్తయిన ఇప్పటికీ అమలు చేయడం లేదని తన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల వీరాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరులపాడు మండలం వీరులపాడు సిపిఎం పార్టీ కార్యాలయం లో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తానని వాగ్దానం చేసింది కొత్త ఇసుక పాలసీ తెచ్చి ఇసుకను బంగారం కంటే ఖరీదుగా ప్రజలు కొనేలా తెచ్చి ప్రజల నడ్డి విరగ్గొట్టిన జగన్మోహన్ రెడ్డి పాలనాతో విసుగు చెందిన ప్రజలు ఆయనను ఇంటికి పంపించారని ఆయన తెలిపారు. మేము అధికారంలోకి వస్తే ఉచితంగానే ప్రజలకు ఇసుక అందిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు వంద రోజులు గడిచిన ఎందుకు పాత రేటునే అమలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రజలకు ఒక ట్రాక్టర్ ఇసుక 2000 నుండి 3000 వరకు పలుకుతుందని అది కూడా దొరకని పరిస్థితి ఉందని ఇసుక దొరకక ఇళ్ల నిర్మాణం జరగక భవన నిర్మాణ కార్మికులకు పని దొరికేటి పరిస్థితి లేదని, దీనివల్ల భవన నిర్మాణ కార్మికులు పనులు కోల్పోతున్నారని ఆర్థిక ఇబ్బందులకు లోన్ అవుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్, సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి మండల కమిటీ సభ్యులు కోడూరు.పిచ్చేశ్వరావు, పల్లె కంటి బాబు, షేక్ లాల్ అహ్మద్, గడ్డం ప్రభాకర్, మారపాక శీనుబాబు,గుంజి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్న చైర్ పర్సన్ కటకం



**పెడన,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవముల సందర్భంగా శ్రీ పైడమ్మ అమ్మ వారిని చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.కటకం నాగ కుమారి ప్రసాద్ దంపతులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ పిచ్చిక నాగ సతీష్ బాబు కటకం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**నందిగామ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** దసరా శరన్నవ రాత్రి మహోత్సవంలో భాగంగా ఎనిమిదో రోజు దుర్గాష్టమి సందర్భంగా త్రిశక్తి నిలయంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారు గురువారం కనకదుర్గ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు రాజేష్ శర్మ అమ్మవారిని దుర్గాదేవికి అలంకరించి విశేష కుంకుమార్చన, ఖడ్గమాల పూజ,దుర్గా సూక్త పారాయణ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు సామినేని మృత్యుంజయరావు దంపతులు పూజ కృతవులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు సమకూర్చారు.



## విజయదశమి సందర్భంగా పోలీస్ అధికారులకు శాలువ తో చిరు సన్మానం

**కూకట్ పల్లి,అక్టోబర్10 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు,కమిటీ సభ్యులు జి ప్రసాద్,ఎస్ శ్రీధర్ రావు,వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ తదితరులు దసరా పండగ సందర్భంగా కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా సిఐ ముత్తు ని కలిసి శాలువాతో సన్మానం చేశారు. అదేవిధంగా ఎస్సై రామకృష్ణ,ఎస్సై దీక్షిత ను కలిసి శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**కూకట్ పల్లి,అక్టోబర్10 (వార్తాప్రభ):**కూకట్ పల్లి లోనీ వడ్డేపల్లి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిది రోజులుగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. వివేకానంద నగర్ లోనీ వడ్డేపల్లి నివాసం నుండి బతుకమ్మను ఆకర్షణగా తీసుకువెల్లి కూకట్ పల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద బతుకమ్మను పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ మహిళలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూల పండుగలో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు.





**కూకట్ పల్లి,అక్టోబర్10 (వార్తాప్రభ):**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ పండుగను కూకట్ పల్లి గ్రామంలో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ఇంట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తీరొక పూలతో పేర్చిన బతుకమ్మను ఇంటి నుండి ప్రత్యేక ఆకర్షణగా తీసుకువెల్లి హనుమాన్ ఆలయం వద్ద పెట్టి బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ రోజా దేవి. చివరి రోజైనా సద్దుల బతుకమ్మను మహిళలందరూ ఆనందంగా జరుపుకున్నారు.

## ధనలక్ష్మి అవతారం 60లక్షల రూపాయలతో అమ్మవారి అలంకరణ..



**బెల్లంపల్లి అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గా నవరాత్రి మహోత్సవం సందర్భంగాబెల్లంపల్లి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం అమ్మవారు ధనలక్ష్మీ రూపంలో దర్శనం ఇచ్చారు..శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ధనలక్ష్మి అవతారంలో అమ్మవారికి 60లక్షల రూపాయల నగదుతో అలంకరించారు. ఇందులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ కలిసి దాదాపు 60లక్షల రూపాయల నగదును వినియోగించి అమ్మవారికి అదేవిధంగా అమ్మవారి ఆలయానికి కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు..

# రానున్న రోజులలో బిజెపి జెండా తెలంగాణలో ఎగరడం ఖాయం

### –ముమ్మరముగా జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మియాపూర్ డివిజన్,హైదర్ నగర్,లింగంపల్లి పలు డివిజన్ లో గురువారం భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి,మరింత వేగవంతం చేయాలని సూచించడానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా కార్యకర్తలను కలుస్తూ సభ్యత్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండ విశ్వ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గ ముఖ్య నాయకులు విధిగా 500 వందలకు మించకుండా సభ్యత్వ నమోదు చేపట్టాలని, రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం నమోదు కార్యక్రమంలో ముందు వరుసలో ఉంచాలని కోరారు. నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరిగి స్వచ్ఛందంగా ప్రజలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రవి కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు,మణి భూషణ్,నాగుల్ గౌడ్, రవీందర్రావు,మాణిక్ రావు,నవీన్ గౌడ్,అరుణ్ కుమార్,ఎల్లేష్,నర్సింగ్ యాదవ్,నరసింహ చారి, లక్ష్మణ్ గణేష్,రాజేష్ మొదలగురు పాల్గొన్నారు.

## శిల్పారామం లో ఘనంగా కొనసాగుతున్న దసరా ఉత్సవాలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా సాగుతున్నాయి గురువారం సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని శిల్పారామం ఆవరణలో మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో ఆడారు . డాక్టర్ టి కె సరోజ శిష్య బృందం మరియు ఐఐటీ స్టూడెంట్స్ “మ్యూజికల్ ఫాబ్రిక్– ది పిక్చర్ అఫ్ డైవర్సిటీ “ సంగీత విభావరి లో హార్మోనియం– సోహం , తబలా,మ్రిదంగం – రహిత వర్మన్,బీట్ బాక్సింగ్–రానా ప్రతాప్,కీబోర్డ్–వైష్ణవ, హా మరియు గాత్రం సున్వర, మధురిమా,అనుష్క, ఆనందితా,ప్రియాంష్, కౌశేయ,సోముసుత ల సంగీత విభావరి అలరించింది. అనూష శ్రీనివాస్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో గజవదాన,వరవీనా,కులుకగా నడవరో,దశావతారం,తిల్లాన అంశాలను మాన్య,మానస, లోచన,శ్రీ లాస్య,సాత్విక, లలిత ,కీర్తి,లాస్య,తన్వి, హాదీక్షిత,హార్షిక,మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## ప్రజాక్షేత్రంలోని ప్రజా ప్రతినిధులకు విజయ దశమి శుభాకాంక్షలు



**కూకట్ పల్లి,అక్టోబర్10(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో దసరా పర్వదినం సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఛాంబర్ లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని పీఏసీచైర్మన్ ఆరెకపూడి గాంధీ శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నర్సింహా చార్యులు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో పాటు నాయకులు సంజీవ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజు, మారబోయిన రాజు యాదవ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రసాద్, కోనేరు ప్రసాద్ , శ్రీనివాస్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, అక్బర్ ఖాన్, పోతుల రాజేందర్, అనిల్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, ఎండి. ఇబ్రహీం, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్ , చైతన్య నరేందర్ బల్లా, శశాంక్ , కంది జ్ఞానేశ్వర్, మధుకర్, పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార దిగ్గజం రతన్ టాటా కు ఘన నివాళి




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబా పేట్ లో ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల మక్త గ్రామస్తులు గుండె గణేష్ ,పి నర్సింగరావులు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మక్త పోచమ్మ దేవాలయం వద్ద అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శనంగా తీసుకొని వ్యాపార రంగం లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. రతన్ టాటా జీవితం ఎందరికో ఆదర్శమని,ప్రపంచంలోనీ ధనవంతుల్లో అయన ఒకరుగా నిలవడం మన దేశానికి గర్వకారణమన్నారు. అయన లేని లోటు వ్యాపారస్థులకు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పి నర్సింగ్ రావు,కే శ్రీధర్,జి. దయానంద్ ముదిరాజ్,జి. రాజు,డి. శేఖర్, రాము,,చిన్న శ్రీను,దినేష్, వీరేందర్,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ ప్రారంబోత్సవానికి భారీ ఏర్పాట్లు.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం, అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 12 వ తేదిన శనివారం అశ్వరావుపేట పామయిల్ ఫ్యాకటరీ లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గంటకు 31 టన్నుల తో 2.5 మెగావాట్ల సామర్థ్యంతో అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించినటువంటి పవర్ ప్లాంట్ పండుగ రోజున రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫెడ్ టీమ్ మరియు జిల్లా యంత్రాంగ పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రైతులందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ పవర్ ప్లాంట్ ప్రారంభించడం ద్వారా ఆయిల్ ఫ్యాక్టరీని ఇంకా విస్తరింప చేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో జిల్లాలో ఇంకా పెద్ద ఎత్తున పామాయిల్ సాగు తో ముందుకు సాగడానికి ఈ పవర్ ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. దసరా పండగ రోజున ఈ పవర్ ప్లాంట్ ను ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని, జిల్లాలోని రైతులందరూ ఈ దసరా పండుగ మా అందరితో కలిసి జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ ఇంచార్జ్ అధికారి కే కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ బాలకృష్ణ, ఆయిల్ ఫెడ్ టీమ్ సభ్యులు మరియు రైతులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

## అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### –శాసనసభ్యులు గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యలతో జీవించాలని పీఏసీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్,శ్రీనివాస్ చౌదరి, రజినీకాంత్,కాశినాథ్ యాదవ్ మరియు కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పహిల్వాన్ పురంలో జోరుగా బతుకమ్మ సంబరాలు

### ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



**వలిగొండ:అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కలబృందంచే జానపద కళాకారులు బతుకమ్మ పాటలతో హెూరెత్తించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి. సాయంత్రం అంతా ఒక్క చోట చేరి బతుకమ్మ పాటలతో హెూరెత్తించారు. యువతులు, చిన్నారులు ఆడిపాడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఏజెఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎలిమినేటి జంగారెడ్డి హాజరై అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్ పల్లి,అక్టోబర్10(వార్తాప్రభ)**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ శ్రీ కనకదుర్గ నాగదేవతా సహిత పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యుడు జనసేన పార్టీ నాయకుడు బండారి ప్రసన్నాంజనేయులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గురువారం అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,మోహన్, పసుపులేటి ప్రసాద్,సూర్య, పులగం సుబ్బు,మరియు దేవాలయ కమిటీ సభ్యులు పద్మారావు,ఏడుకొండలు, ఎం. శ్రీనివాస్,నాగేశ్వరరావు,వి. శ్రీను,ఎస్. వెంకటేశ్వరరావు,జి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంట్లో అంగరంగ వైభవం బతుకమ్మ వేడుకలు.



**కూకట్ పల్లి,అక్టోబర్10 (వార్తాప్రభ):**కూకట్ పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంట్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మలను హనుమాన్ ఆలయం వద్ద ఉంచి పాటలతో ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రావు,ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కంటెస్టెడ్ ఎంపీ లక్ష్మారెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,కురుమయ్యగారి కొండల్ రావు, వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉన్నారు.

# ఎడిటోరియల్

## నిజంగా రత్నమే

### మంచితనమే ఆయన సంపద

దేశంలో దిగ్గజ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ అయిన రతన్ టాటా ఈ లోకాన్ని వీడిపోయారు 86 ఏళ్ల వయసులో ఆయన ముంబైలోని ఒక ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం దేశాన్ని కుదిపింది. ఆయన అత్యంత సంపన్నుడు. పారిశ్రామికవేత్త.ఇలాంటి వారు చనిపోతే కార్పొరేట్ సంస్థలు స్పందిస్తాయి కానీ సగటు జనాలు కన్నీరు పెడుతున్నారేంటి. ఈ ప్రశ్నకు జవాబు చాలా లోతు అయినది. నిజమే ఆయన అత్యంత సంపన్నుడే. దానికి మించి మంచితనాన్ని నిండుగా సంపాదించుకున్న మహా ధనికుడు. అందుకే రతన్ టాటా ఇక లేరు అంటే దేశం మొత్తం ఆవేదనతో తల్లడిల్లుతోందినిండు జీవితాన్ని పండించుకున్న రతన్ టాటా మనిషి ఎలా బతకాలో ఒక స్ఫూర్తిగా నిలిచి చూపించారు. డబ్బు ఎంత ఉన్నా నేల మీదనే కాళ్ళు ఉండాలని బుర్రకు గర్వం తలకెక్కకూడదని భావించారు. అందుకే ఆయన సాధారణ జీవితాన్నే గడిపారు. పేదల పట్ల దేశం పట్ల తన చిత్తశుద్ధిని ఎపుడూ చూపిస్తూనే ఉన్నారు.ఆయన వినయ విధేయ రాముడిగానే నిలిచారు. అలా కోట్లాది మనసులు గెలిచారు. తనకు ఉన్న కోట్లాది సంపద వల్ల ఆయన ఈ రోజు గొప్పవారు కాలేదు. తన ఉన్నతమైన వ్యక్తిత్వం వల్లనే ఆయన అందరి మదిని చూరగొన్నారు. దేశం ముందు తరువాత నేను అన్న ఆయన విధానమే ఈ రోజు భారతదేశానికి ఒక గొప్ప రత్నం గా భూమి పుత్రుడిగా ఆయనను మిగిల్చింది.ఆయన కోట్లాది సంపదకు వారసుడిగా లేరు, మంచితనానికి ప్రేమకు వారసుడిగా తరాలకు గుర్తుండిపోతారు. ఆయనలో నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్నాయి. అందుకే టాటా గ్రూప్స్ ని లక్షల కోట్ల లాభాల బాట పట్టించారు. అదే సమయంలో దేశం పట్ల ప్రేమ ఉంది. అందుకే తన సంపదలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు అలా దేశానికి అవసరమైన అన్ని సందర్భాలలో విరాళంగా ఇచ్చారుఆయనలోని సమాజం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఈ రోజు ఆయన లేకున్నా జనం గుండెల్లో నిలిపాయి. ఆయన లేని లోటుని భర్తీ చేయడం కష్టం అన్న మాటను కూడా అనిపించగలిగాయి. ఆయన నాయకత్వంలోని టాటా ట్రస్ట్‌లు దేశంలోని అతి పెద్ద స్వచ్ఛంద సంస్థలలో ఒకటిగా ఉన్నాయి.ఆ సంస్థల ద్వారా ఆయన ఎప్పుడూ ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి సాంఘిక సంక్షేమంపై దృష్టి సారిస్తూ వచ్చారు అంతే కాదు టాటా గ్రూప్ యొక్క లాభాలలో 60శాతం కంటే ఎక్కువ ఈ ట్రస్ట్‌లకే ఇచ్చి వాటి ద్వారా సమాజ సేవ చేశారు. తన సంపదను సమాజ హితం కోసం ఉపయోగించడంలో ఆయన మహా మనీషి అని అర్థం అవుతుంది.ఆయన దేశంలో లక్షలాది మంది పేదల జీవితాలలో మార్పు తీసుకుని రావాలనుకున్నారు. బీదలు సాదల జీవితాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాలు ఆయనలోని మానవత్వాన్ని చాటి చెబుతాయి. స్వచ్ఛమైన తాగునీరు అందించడం, ఆసుపత్రులను నిర్మించడం నిరుపేద పిల్లలకు విద్యకు నిధులు అందించడం వంటివన్నీ ఆయన టాటా ట్రస్ట్ ద్వారా చేశారు.ఆయన ఎప్పుడూ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంపొందించడం గురించి మాత్రమే ఆలోచించలేదు. తన దేశాన్ని అందులోని ప్రజలను ఉద్ధరించడం గురించి కూడా చాలా ఎక్కువగా ఆలోచించారు. ఇక దేశానికి ఎపుడు సమస్య వచ్చినా ఆయన నేను ఉన్నాను అని నిలిచారు. 2008 ముంబై ఉగ్రవాద దాడులు జరిగాయి. అక్కడ టాటా ఆస్తి అయిన తాజ్ మహల్ ప్యాలెస్ హొటల్ కూడా విధ్వంసం అయింది.ఆ వెంటనే రతన్ టాటా వ్యక్తిగతంగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారిని సాయం చేశారు. ఆ కుటుంబాలకు అండగా ఉండేలా చూసుకున్నారు. మళ్ళీ ఆ హొటల్ ని శత్రు దుర్భేద్యంగా నిర్మించారు కూడా. ఇలా ఎంతో సంపద మరెన్నో విజయాలు ఉన్నా కూడా రతన్ టాటా సామాన్యుడిగానే గడిపారు.ఆయనకు జంతువులపై అతని ప్రేమ ఎక్కువ. అలాగే సాటి మనుషుల మీద అవ్యాజమైన ప్రేమ. అది ఆయనలోని మహా మనీషిని లోకానికి చూపించింది. 1937లో గౌరవప్రదమైన కుటుంబంలో జన్మించిన రతన్ టాటా చిన్నతనంలో నాన్నమ్మ అమ్మమ్మ వద్దనే పెరిగారు. ఆయన కార్నెల్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. అలాగే లాస్ ఏంజిల్స్‌లో స్థిరపడాలని కలలు కన్నారు కానీ అమ్మమ్మ అనారోగ్యం పాలైనపుడు తిరిగి భారతదేశానికి వచ్చారు. అలా తన కొత్త జీవితాన్ని మొదలుపెట్టారురతన్ టాటా 1963లో టాటా స్టీల్‌తో ప్రారంభించినది మొదలు దానిని ఒక సవాల్ గా తీసుకున్నారు. 1991లో టాటా గ్రూప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినపుడు భారతదేశం ఆర్థిక సరళీకరణ విధానం వైపు ఉంది. అయితే ఆయన ఆ సమయంలో మరింత సమర్థంగా పనిచేసి లక్షల ఆస్తిగా టాటా గ్రూప్స్ ని మలచారు. రతన్ టాటా సారథ్యంలో టాటా గ్రూప్ అభివృద్ధి చెంది ప్రపంచవ్యాప్తం అయింది.టాటా బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. టాటా స్టీల్ నుండి సాఫ్ట్‌వేర్ వరకు టెలికమ్యూనికేషన్స్ నుండి ఏవియేషన్ వరకు అలాగే ఫ్యాషన్ రంగం వరకు పూర్తి స్థాయిలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఇక రతన్ టాటా యొక్క గొప్ప విజయం 2008లో విడుదలైన ప్రపంచంలోనే అత్యంత చౌకైన కారు అయిన టాటా నానోగా చెప్పాలి. అది ఒక లక్ష రూపాయలకే అందించారు. అలా సామాన్యుడి కోసం కారుని తయారు చేయడంలోనే ఆయన ఫోకస్ పేదల మీద ఉంది అని అర్థం చేసుకోవాలి.

## అమూల్యమైన అక్షరాలు



అక్షరాల తోటలో
ఆనందమున్నది
అందులో విహరిస్తే
హాయి ఎంతో ఉన్నది
అక్షరమే దీపము
వెలించును జీవితము
అజ్ఞానం తొలగించి
పంచును విజ్ఞానము
అక్షరాలు లేకున్న
కావ్య రచన సున్న
వాటినే స్నేహించు
అన్నింటిలో కన్న
అక్షరమే ఆయుధము
ఆశ్రయిస్తే జయము
అక్షరాల కాంతిలో
సాగించుము పయనము

**-గద్వాల సోమన్న**
9966414580

## రతన్ టాటా ఇక లేరు!!



టాటా వంశాకాశంలో
సూర్యుడు రతన్ టాటా గారు
మానవత్వం,దాతృత్వంలో
సాగరమంత మనసున్న వారు
పారిశ్రామిక రంగంలో
గగనాన్ని తాకిన భగీరతుడు
దేశదేశాల్లో దేశ కీర్తి
చాటి చెప్పిన భారతీయుడు
నవల్ టాటా ముద్దుల పుత్రుడు
వ్యాపారవేత్తలకు మిత్రుడు
"పద్మవిభూషణ్, పద్మభూషణ్"
పురస్కారాలు గైకొని ఘనుడు
ఆదర్శానికి మారుపేరు
హుందాతనమే వారు తీరు
శ్రీ జమ్‌షెడ్జీ మునిమనుమడు
రతన్ టాటా గారు ఇక లేరు

**-గద్వాల సోమన్న**
9966414580

## అమ్మవారి అనుగ్రహంతోనే శాసన సభ్యునిగా ఎన్నికయ్యాను...

■ భక్తులందరికీ సులభతర దర్శనం... ■ దివ్యాంగులు, వృద్ధుల దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు... ■ లోటుపాట్లను సరి చేసుకుంటాం.వచ్చే ఏడాది మరింత అద్భుతంగా నిర్వహిస్తాం...



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత దశాబ్ద కాలంలో ఇంద్రకీలాద్రి పర్వతంపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి ఏడాది జరిగే శరన్నవరాత్రి మహోత్సవాలలో ఈ ఏడాది దసరా ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల అభిప్రాయం ప్రకారం 95 శాతం మంది భక్తులు రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లు అద్భుతమని ప్రశంసించడం రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిన అతిపెద్ద ప్రశంస అని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) అన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం జగన్మాత దుర్గాదేవి అలంకారాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియా పాయింట్ లో మాట్లాడుతూ... కనకదుర్గమ్మ వారు నివసిస్తున్న ప్రాంతానికి శాసన సభ్యునిగా ఎన్నిక కావడం దుర్గామాత అనుగ్రహమేనన్నారు. ప్రతి ఒక్కరికి సులభతర దర్శనం అందించేందుకు శాఖల మధ్య సమన్వయం కూడా బాగా కలిసొచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, ఇంద్రకీలాద్రి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో అందిస్తున్న సహకారం వల్లే భక్తులు ఎంతో సంతోషంగా దర్శనం చేసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో దేవస్థానంపై జరిగే అన్ని ఉత్సవాలలో... మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది చేసిన ప్రయోగాలన్నీ విజయవంతం అయ్యాయన్నారు. ముఖ్యంగా వీఐపీ దర్శనాల కోసం ప్రత్యేక సమయం కేటాయింపు, దివ్యాంగులను దర్శనానికి తీసుకెళ్లేందుకు ప్రయోగాత్మకంగా వినియోగించిన యంత్రాలు... పనితీరు మెరుగుపరిచేందుకు వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి చక్కదిద్దుతామన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవాలయ సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం బహుకరించారు.

## ఘనంగా దివంగత సీపీఐ నేత తమ్మిన పోతరాజు 112 వ జయంతి వేడుకలు

■ దివంగత తమ్మిన పోతరాజు సీపీఐ పార్టీకి,ప్రజలకు కృషి మరువలేనిది ■ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాట యోధుడు తమ్మిన పోతరాజు ■ సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన తమ్మిన పోతరాజు కృషి మరువలేనిదని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కొనియాడారు.కామ్రేడ్ తమ్మిన పోతరాజు 112 వ జయంతి కార్యక్రమం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కొత్త పేట లెనిన్ భవన్ లో పోతరాజు చిత్రపటానికి సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ్మిన పోతరాజు నగరంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి తన వంతు కృషి చేశారని, ఎందరో యువకులను, కార్మికులను కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులు చేశారని, పార్టీ బలోపేతానికి బాటలు వేశారని, రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎంపికై విజయవాడ నగర అభివృద్ధి కోసం, పాతబస్తీ కొండా ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పన కోసం, కృషి చేయటం ద్వారా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. నీతి, నిజాయితీలతో తన జీవితాన్ని గడిపారని అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో 52 మంది కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యులలో, తమ్మిన పోతరాజుతో సహా తమ శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించారని గుర్తు చేశారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం, ప్రైవేటీకరించటం దుర్మార్గమన్నారు. అందుకనే రాష్ట్ర ప్రజలు గమనించి, ప్రజల కోసం పనిచేసే, మంచి శాసనసభ్యులను ఎన్నుకోవడం ద్వారా మన ప్రాంత, రాష్ట్ర అభివృద్ధితో పాటు, దేశ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, మూలి సాంబ శివ రావు,పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణా రావు కార్యవర్గ సభ్యులు డి.వి. రమణబాబు, ఓర్సు భారతి,తూనం వీరయ్య,సింగ రాజు సాంబ శివ రావు,డివిజన్ పార్టీ కార్యదర్శిలు కరోతి వెంకటేశ్వరరావు, ఆకుల ఏసు, పైడికత్తుల రాము, ముఠా కార్మిక సంఘం కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు,ఎఐవైఎఫ్ నగర నాయకులు ఎస్ మోహన్, శీరం రవి,పి హరీష్, స్థానిక నాయకులు చిప్పాడ మారుతి రావు, సయ్యద్ అక్కిమ్, గుడేలా జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఏపీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎమ్మెస్ బేగ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ చిట్టినగర్ శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్ బేగ్గురువారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు బెవర సాయి సుధాకర్, తెలుగు యువత నాయకులు పైలా సతీష్,తమ్మిన శేఖర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత ఎంఎస్ బేగ్ బృందానికి సాదర స్వాగతం పలికారు.అనంతరం ఆలయ పండితులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో ఎమ్మెస్ బేగ్ ను దేవాలయంలోనికి తీసుకువెళ్లి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు, పూజల అనంతరం వేద పండితులు ఎమ్మెస్ బేగ్ కి వేద ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఎమ్మెస్ బేగ్ మీడియాతో మాట్లాడుతూ ఎంతో చరిత్ర,మహిమ కలిగిన చిట్టినగర్ నగరాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని,అమ్మవారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరికి ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు పైలా సతీష్, తమ్మిన శేఖర్ లు మాట్లాడుతూ నగరాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి సంబంధించి గతంలో ఎండోమెంట్ కి బైండోవర్ కాకుండా ఎమ్మెస్ బేగ్ తండ్రి ఆనాటి మంత్రి దివంగత ఎంకే బేగ్ ఎంతో కృషి చేశారని నగరాల సామాజిక వర్గానికి ఆయన అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ అలాగే భవిష్యత్తులో ఎమ్మెస్ బేగ్ కూడా తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు పొంది తమకు అండగా నిలుస్తారనే ఆకాంక్షను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, సభ్యులు బెవర సాయి సుధాకర్, తెలుగు యువత నాయకులు పైలా సతీష్ తమ్మిన శేఖర్ మాజీ కార్పొరేటర్ సుఖాసి సరిత, సారేపల్లి రాధాకృష్ణ,బూర కనకారావు,ఈది నాగేశ్వరరావు, పైలా దుర్గారావు, బంక సురేష్,భోగవల్లిరమేష్,లక్కు శాంతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ మహాలక్ష్మి అమ్మవారు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి



మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు (పి.సి ), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా సందర్భంగా ప్రతి నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానంలో దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పిల్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ కొనకళ్ళ నారాయణరావు.



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు మహబూబ్ మండపం వద్ద వేద ఆశీర్వచనం అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సూచనల మేరకు శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. సామాన్య భక్తుల సైతం దర్శనం సాఫీగా నిర్వహించు కోగలుగుతున్నారంటే అన్ని శాఖల సమన్వయ సమిష్టికృషి కారణమని ఆయన అన్నారు. అమ్మవారి ఆశీర్వచనం వలన తాను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పదవి దక్కిందని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ఆర్టీసీ రథచక్రాలు వంటిదని, అమ్మవారి దయతో ఆర్టీసీ లాభాలతో సురక్షితంగా నడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.

## తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త!!!

### బాలికలే కాదు బాలురకు కూడా రక్షణ కరువు???



**మచిలీపట్నం అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం విద్యార్థి దశలో ఉన్న చిన్నపిల్లలను తల్లిదండ్రులు ప్రతిక్షణం గమనిస్తూనే ఉండాలి. బాలికలనే కాదు నేటి సమాజంలో బాలురను కూడా గమనిస్తూ ఉండాలి. బాలుర పట్ల కూడా కొంతమంది ప్రబుద్ధులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. 10 సంవత్సరాల వయస్సు ఉన్న మైనర్ బాలురు ఏమి చేస్తున్నారు? ఎక్కడికి వెళ్తున్నారు? వారితో పక్క వాళ్ళు ఎలా ప్రవర్తిస్తున్నారు? అనే విధానంలో ప్రతిక్షణం తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. బాలికలలాగానే బాలురను కూడా కంటికి రెప్పలాగా కాపాడుకోవాల్సి వస్తుంది. నేటి సమాజంలో కొందరి ప్రవర్తనతో ఆపద ఏ క్షణం లో ఎలాగ ముంచుకొస్తుందో అంచనా వెయ్యలేం.మచిలీపట్నంలో నిన్న జరిగిన ఘటన బాలురకు కూడా రక్షణ కరువైందని తెలుస్తోంది. సేకరించిన సమాచారం మాత్రమే పాఠశాలకు దసరా సెలవులు కావడంతో భాస్కరపురానికి చెందిన 10 సంవత్సరాల మైనర్ బాలుడు ఆడుకోవటానికి ఆదర్శనగర్ వెళ్ళాడు. ప్రతిరోజు లాగానే తన తోటి వారితో ఆటలాడుకుంటూ ఆనందంగా ఉన్నాడు. ఆ మైనర్ బాలుడిని గమనిస్తూ ఉన్న ఆదర్శ నగర్ కు చెందిన ఓ ప్రబుద్ధుడు తన మనసులో చెడు ఆలోచనలతో ఉన్నాడు. యుక్త వయస్సులో ఉన్న ఆ యువకుడు చెడ్డా బుద్ధితో ప్రవర్తించాడు. భాస్కర పురానికి చెందిన మైనర్ బాలుడు ఆటలాడుతున్న సమయంలో అతనిని యువకుడు తన ఇంటిలోకి లాక్కొని వెళ్లి తలుపులు వేసి చెడుగా ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది. యువకుడి పైశాచిక చేష్టలకు భయపడిన బాలుడు వెంటనే జరిగిన ఉదాంతాన్ని తండ్రికి వివరించాడు. కోపంతో రగిలిపోయిన తండ్రి వెంటనే ఆ యువకుడు పై ఫిర్యాదు చేయడానికి మచిలీపట్నం పోలీస్ స్టేషన్ కు వెళ్ళాడు. ఈ ఫిర్యాదు పై పోలీసులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గతనెల్లో వచ్చిన వరదల కారణంగా భవానీపురం,కామకోటినగర్, రామరాజ్యనగర్,రాజరాజేశ్వరిపేట, సింగ్ నగర్ ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరి పుస్తకాలు కోల్పోయిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈరోజు ఉదయం హరివిల్లు ఫౌండేషన్ వారిచే నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీనియర్ సభ్యులైన ఎం.బాలసూర్యనారాయణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ సభ్యుడైన ఎం.వి. చంద్రమోహన్ ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వారికి అవసరమైన టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందజేస్తారని. ఈసారి వరదల కారణంగా పుస్తకాలు కోల్పోయిన షుమారు రెండువందల యాభై మంది విద్యార్థినీ, విద్యార్థులకు తమ ఫౌండేషన్ తరపున నోట్ బుక్స్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కార్యదర్శి అయిన డా. శరత్ కుమార్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ సభ్యులలో చాలామంది వరద ప్రభావంతో ఇబ్బందులు పడినప్పటికీ ఇటువంటి సేవాకార్యక్రమంలో తమ సేవలను అందించడం అభినందనీయమన్నారు. గురువారం జరిగిన నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ సహాయ కార్యదర్శి యు.కనకారావు, కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి.ఎం.శ్రీదేవి, సభ్యులు ఎం.డి.నజీర్, పి.రాజేష్, ఇర్షాద్, కె.లలిత, వి.వి.దుర్గాప్రసాద్, యు.నాగలక్ష్మి తదితరులు పాల్గొని తమ సేవలనందించారు.

## దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

### తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు



**విస్సన్నపేటఅక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో పిల్లి వారి వీధిలో శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన ప్రత్యేక పూజలను తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ వైభవ జ్యుయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని జగజ్జనని పదునాలుగు భువనబాండములను ఏలే అఖిలాండేశ్వరి దుర్గమ్మ తల్లిని కోరుకున్నట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు.

# నేడు (శుక్రవారం) 28 "యంగ్ ఇండియా - ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు" శంకుస్థాపన

■ షాద్ నగర్ కొందుర్గ్ లో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రేపు (శుక్రవారం) వివిధ జిల్లాల్లోని 28 ప్రాంతాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. మొదటి దశలో చేపట్టనున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ల పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో గురువారం సాయంత్రం సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి అజిత్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు లు కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్ లో శాంతి కుమారి మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మధిర నియోజకవర్గం లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలియచేసారు. రేపు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధిత జిల్లాల మంత్రులు, ఇంజార్జ్ మంత్రుల ఆమోదం పొందిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సవ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని స్పష్టం చేసారు. ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. నేడు సాయంత్రమే సంబంధిత అధికారులు, ఇంజనీర్లతో శంకుస్థాపన జరిగే ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం భూమి లభ్యత ఉన్న ఈ 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రెండవ దశలో ఇతర ప్రాంతాల్లో భూమి ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని సి.ఎస్ తెలిపారు.

**శంకుస్థాపన జరిగే 28 నియోజక వర్గాలు** శంకుస్థాపన జరగనున్న నియోజక వర్గాలు: కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్గొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్ చాంద్రాయణగుట్ట మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, హల్కా, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట

## శ్రీ లక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మిశెట్టి వాసు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి మెయిన్ బజార్ బొడ్డురాయి సెంటర్ లో దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ అమ్మవారినీ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మిశెట్టి వాసు గురువారం నాడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను వేదమంత్రాలతో సాదరంగా ఆహ్వానించారు.అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ శ్రీ సాధిని మాతా శరన్నవరాత్రి కమిటీ సభ్యులు, జనసేన నాయకులు ఫణివంశీ, రమేష్, నరేష్, దనేకుల శివాజీ, కంటి సీతారామయ్య, నల్లగచ్చు మురళీ పాల్గొన్నారు.

## కొండపల్లి లో చైన్ స్నాచర్ పట్టివేత

### పట్టుకొని దేహ శుద్ధి చేసిన గ్రామస్తులు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పట్టణం లో గురువారం నాడు చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. కుమ్మరి బజార్ లో నడుచుకుంటూ వెళుతున్న అన్నపూర్ణ అనే మహిళ మెడలో నుండి చైన్ ను లాక్కొని పరారయ్యాడు. వెంటనే స్పందించిన స్థానికులు మెయిన్ బజార్ 6 వంపుల సెంటర్ వద్ద పట్టుకున్నారు. దొంగను దేహశుద్ధి చేసి చైన్ ను స్వాధీన పరుచుకొని మహిళలకు అందజేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందజేయగా స్టేషన్ లో ఎవరు అందుబాటులో లేకపోవడంతో స్థానికులే పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి దొంగను అప్పజెప్పారు.

## పేట చెరువుకు సోమశిల జలాలు విడుదల





**అనుమసముద్రంపేట అక్టోబర్ 10 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామ చెరువుకు సోమశిల జలాలను గురువారం విడుదల చేశారు. అనుముసముద్రం గ్రామ నాయకుడు పులిమి సుధాకర్ రెడ్డి రైతులు కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి తమ చెరువుకు సోమశిల జలాలను అందించాలని కోరారు దాంతో స్పందించిన మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వెంటనే సోమశిల జలాలను అనుమసముద్రం చెరువుకు విడుదల చేయాలని సోమశిల ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఏ ఈ శ్రీనివాసులు రెడ్డి గ్రామ నాయకులు సుధాకర్ రెడ్డి రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనుమసముద్రం చెరువుకు రాజవోలు చెరువు సమీపంలో ఉన్న తూము నుంచిసోమశిల జలాలను విడుదల చేశారు. అనుమ సముద్రం చెరువుకు అడిగిన వెంటనే సోమశిల జనాలను అందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## దుర్గా దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

**అనుమసముద్రంపేట అక్టోబర్ 10 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గా అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు వాకిచర్ల విజయ భాస్కర రావు వాకిచర్ల వీర ప్రతాప్ వాకిచర్ల రవితేజలు అందజేశారు. ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులకు నిమ్మసాగులో మెలకువలపై అవగాహన

### రైతులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహణ



**కలువాయి అక్టోబర్ 10 (వార్తాప్రభ)** జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమము మండలంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరపబడినది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి మారుతి దేవి వరిలో ప్రస్తుత రబీ సీజన్లో సాగు చేసుకునే రకాలు బిపిటి 5204 అక్టోబర్ 15– నవంబర్ 15 లోపు నారు పోసుకోవాలని కేఎన్ఎం 1638 నవంబర్ మొదటి వారంలో ఆర్ఎన్ఆర్ 15048 నవంబర్ 15 వ తేది తరువాత అనుకూలమని తెలియచేయడమైనది. వరిలో సమగ్ర పోషక కలుపు నీటి యాజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త శ్రీమతి డా. వి. సురేఖ ఏఆర్ఎస్ పొదలకూరు జొన్నలో సాగు చేసుకునే రకాలు వాటి యాజమాన్యం పెసర మినుము శనగ రకాలు మంచి యాజమాన్య పద్ధతులు ఇక్కడ సాగుకాబడిన బీర దొండ మామిడి నిమ్మ పంటలను ఆశించిన పురుగులను గమనించి వాటి సమగ్ర సస్య రక్షణ పద్ధతులను ముఖ్యంగా వేపనూనే పిచికారి గురించి శ్రీమతి శైలజ కుమారి ఏఓ జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారు విత్తనశుద్ధి మొలక శాతం సేంద్రియ ఎరువుల వాడకం గురించి వివరించారు. మిధిలా హెచ్ ఓ కలువాయి వారి శాఖలో అమలవుతున్న రాయితీలు మరియు నిమ్మసాగులో మెలకువలను వివరించారు. ప్రతాప్ ఏఓ కలువాయి ప్రస్తుత రబీ కాలంలో అమలుకాబడే పథకాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో రైతు సేవాకేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## వందలాది మంది మహిళలతో సామూహిక కుంకుమార్చనలు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవాల్లో భాగంగా వందలాది మంది మహిళలు సామూహిక కుంకుమార్చనలలో పాల్గొంటున్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరీ విస్సంశెట్టి వేంకటరత్నం హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో లోకకల్యాణార్థం నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత ద్విశత చండీయాగ మహోత్సవంలో భాగంగా పలు ప్రత్యేక వైధిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కేబీఎన్ కళాశాల ఆవరణలోని దాసాంజనేయస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా చండీ సప్తసతి హోమంతో పాటుగా అమ్మవారి అలంకారానికి సంబంధించిన మూలమంత్ర సంపుటితో చండీహోమం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా లలితాసహస్రనామాలతో కుంకుమార్చనలను నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమార్చనలకు వందలాది మంది మహిళలు సామూహికంగా పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం చండీహోమంతో పాటు నిత్యం రుద్ర, శ్రీరామ, ఆంజనేయ, సుదర్శన, లక్ష్మీగణపతి, గరుడ, మహాలక్ష్మీ, మృత్యుంజయ, మన్యుసూక్త, నవగ్రహ హోమాలు జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరయ్యే విధంగా మోటివేషనల్ తరగతుల నిర్వహించాలి



**కామారెడ్డి, అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** గురువారం రోజున జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో ఇంటర్మీడియట్ తరగతులలో ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం చాలా పెంచాలని, అందుకు ముందస్తు ప్రణాళికలతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్లాస్ లకు తప్పని సరిగా హాజరయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. మోటి వేషనల్ సినిమాలను ప్రదర్శించాలని సూచించారు. ప్రతీ నెల పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. తరగతి గదిలో బోధన విషయాలతో పాటు, నోట్స్ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలు సన్నద్ధులు కావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. కొన్ని కళాశాలల్లో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉందని, అట్టి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధన అధించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు విషయంలో ఆయా సబ్ కలెక్టర్, ఆర్డీఓ ల సహకారం తీసుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు కళాశాలలను విజిట్ చేయాలని తెలుపడం జరుగుతుందని అన్నారు. ఐ. ఐ.టీ. లో అడ్మిషన్స్ పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఆర్టీసీ బస్సుల విషయం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తో మాట్లాడతానని తెలిపారు. వచ్చే రోజుల్లో తన పర్యటనలలో జూనియర్ కళాశాల లను తనిఖీ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ, విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకోవడం వరకు మాత్రమే జరుగుతున్నదని, తర్వాత క్లాస్ లకు హాజరు కావడం లేదని, పొలం పనులకు, ట్రాక్టర్స్ నడపడానికి, ఇతర పనులకు వెళుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు ఆర్.టీ.సి. బస్సుల సౌకర్యం సరిగా లేదని, కళాశాలలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని, సాయంత్రం 4 గంటల తరువాత బస్సులు లేకపోవడం వలన విద్యార్థులు 3 గంటలకు వెళ్లి పోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సలాం, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## నాలుగు అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**చేజర్ల అక్టోబర్ 10 (వార్తాప్రభ)** పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి తెలిపారు. గురువారం ఆయన చేజర్ల ఎస్ఐ ఎన్. ప్రభాకర్ తో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఉలవపల్లి వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ఎస్ఐ ప్రభాకర్ వారి సిబ్బందితో కలిసి పట్టుకున్నారని తెలిపారు. సంగం సర్కిల్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా ఎక్కడైనా జరిగితే సహించేది లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## దుర్గామాతగా దర్శనమిస్తున్న శ్రీ దుర్గమ్మ అమ్మవారు



**జగ్గయ్యపేట అక్టోబర్ 10 (వార్తప్రభ)** పట్టణంలోని మార్కండేయ బజార్లో ఏర్పాటుచేసిన శ్రీ దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ అమ్మవారు దుర్గా మాత గా భక్తులకు దర్శనమిస్తున్నారు, ఎనిమిదవ రోజు అంటే ఆశ్వయుజ అష్టమి దుర్గాష్టమి లేదా మహాష్టమి పర్వదినం, ఈ రోజున వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడినవారు అస్త్ర పూజ చేస్తారు, తమ వృత్తికి సంబంధించిన సామగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి పూజ చేస్తారు,తమ పిల్లలను తల్లిదండ్రులు ఇతర రోజుల కంటే దుర్గాష్టమి లేదా విజయదశమి రోజున విద్యాభ్యాసం చేయించడం ఉత్తమంగా భావిస్తారు. ఈ రోజుల్లో గనుక చిన్నారుల చేత ఓంకారం రాయించి విద్యాభ్యాసం చేయిస్తే చదువు బాగా వస్తుందని విశ్వసిస్తారు.

## చక్రస్నానం ఏర్పాట్లపై టీటీడీ ఈఓ తనిఖీలు

**తిరుమల అక్టోబర్ 10 (వార్తప్రభ)** : ఈనెల 12న నిర్వహించనున్న చక్రస్నానం ఏర్పాట్లపై టీటీడీ ఈఓ జె. శ్యామల రావు అధికారులతో కలసి గురువారం శ్రీవారి పుష్కరిణీ వద్ద తనిఖీలు నిర్వహించారు. ప్రవేశ మార్గాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, శ్రీవారి సేవకులను సమన్వయం చేసుకుని చక్రస్నాన సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈఓ సీహెచ్. వెంకయ్య చౌదరి, జేఈఓలు వీరబ్రహ్మం, గౌతమి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సీవీఎస్వో శ్రీధర్ పాల్గొన్నారు.

## డిజిటల్ ఫ్యామిలీ కార్డు డేటా ఆన్లైన్లో నమోదు చేయాలి- కలెక్టర్

**ఆదిలాబాద్ అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి).** గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో జిల్లా పాలనాధికారి సందర్శించి డిజిటల్ ఫ్యామిలీ కార్డు డేటా ఎంట్రీ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరిగిందనీ, ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీ నమోదు విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సక్రమంగా సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కుటుంబ ఫొటో ఆన్ లైన్ లో తప్పనిసరిగా అప్ లోడ్ చేయాలనీ, రేపటి లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఈడీఎం రవీందర్, ఆపరేటర్స్, తదితరులు ఉన్నారు.







: పీఏసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ **–వార్తా ప్రభ, శేరిలింగంపల్లి**

# ఉత్పత్తి, ఉత్పాదకత పెంచకపోతే ప్రమాదంలో సింగరేణి
# బొగ్గు అమ్మకం లాభాలు అంతంతే

**■ విద్యుత్ అమ్మకాలు, ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ వల్లే ఎక్కువ లాభాలు ■ భూగర్భంలో టన్నుకు రూ.6000 నష్టం ■ ఓపెన్ కాస్ట్ లలో యంత్ర వినియోగం తగ్గడం విచారకరం ■ సింగరేణి ఉద్యోగులు తమ పని సంస్కృతిని మార్చుకోవడం అత్యవసరం ■ ప్రైవేటు కు ధీటుగా పోటీ పడాలంటే ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిందే ■ కార్మిక సంఘాలు కూడా ఉత్పాదకత పెంపుదలకు సహకరించాలి**

**హైదరాబాద్:అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితి గతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని సింగరేణిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో, లాభాల వాటా పంపిణీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో గురువారం సింగరేణి వ్యాప్తంగా ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర అన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా మాట్లాడి కంపెనీ ఆర్థిక పరిస్థితులను, పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమని, పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక స్థితిగతులను ఉద్యోగులతో పంచుకున్నారు. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాలు కేవలం బొగ్గు ఉత్పత్తి వల్లనే అని చాలామంది భావిస్తున్నారని, కానీ వాస్తవానికి బొగ్గు వల్ల వస్తున్న లాభాల కన్నా ఇతరత్రా ఫైనాన్షియల్ ఇంజనీరింగ్ వల్ల సమకూరుతున్న నిధులతోనే లాభాలు పెరిగాయన్నారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం గత నాలుగేళ్లలో అనేక విప్లవాత్మక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక పరపతి గతంలో AA- గా ఉండేదని, దీనిని చక్కదిద్దడం కోసం చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు సింగరేణి సంస్థ AA+ స్థాయికి చేరింది అన్నారు. గతంలో సింగరేణి సంస్థ అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేదని, ఇప్పుడుసింగరేణి సంస్థ ఆర్థిక పరపతి పెరిగినందు వల్ల బ్యాంకులు వారు సింగరేణి సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు .గతంలో సింగరేణి సంస్థ ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను తక్కువ వడ్డీలకు ఇచ్చే బ్యాంకులకు బదలాయించడంతో వడ్డీ భారం తగ్గిందన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. సింగరేణికి బకాయిలు పడిన పలు విద్యుత్ వినియోగదారులకు సింగరేణి పరపతితో తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం జరిగిందని, తద్వారా సింగరేణి సంబంధించిన బకాయిలు దాదాపు 20 వేల కోట్లు వసూలు అయ్యాయని తెలిపారు. దీనివల్ల తక్కువ వడ్డీకి విద్యుత్ సంస్థలకు రుణాలు లభించడం వల్ల కోట్లాది మంది విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిందన్నారు.కంపెనీ భవిష్యత్ కోసం చేసిన డిపాజిట్ల వల్ల వచ్చే వడ్డీ ఆదాయం రూ.900 కోట్లకు పైగా ఉంటోందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు 500 కోట్ల రూపాయల లాభం సమకూరుతుందని, ఇవన్నీ కలిసి సింగరేణి సంస్థ లాభాల్లో ఉన్నట్లు కనపడుతుందన్నారు.సింగరేణి వాస్తవ ఆర్థిక పరిస్థితి తెలియక అందరూ సింగరేణి వద్ద కోట్లాది రూపాయల లాభాలు ఉంటున్నాయని భావించి తమ తమ డిమాండ్లను ముందు పెడుతున్నారని, కనీసం సింగరేణి అధికారులు ఉద్యోగులకైనా నరే వాస్తవ పరిస్థితి తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.భూగర్భంలో టన్ను బొగ్గు ఉత్పత్తికి 10000 ఖర్చు అవుతుండగా, బొగ్గు అమ్మకం ధర కేవలం 5000 లోపే ఉందని, టన్నుకు సుమారు 5000 నుండి 6000 రూపాయల నష్టం వాటిల్లుతోందన్నారు. భూగర్భ గనుల్లో ఉన్న ఎస్ డి ఎల్, ఎల్ హెచ్ డి యంత్రాలను రోజుకు కేవలం 6 గంటలు మాత్రమే వినియోగిస్తున్నారని, కనుక నష్టాలు భారీగా ఉంటున్నాయన్నారు.ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా భారీ యంత్రాల వినియోగం 24 గంటల్లో కేవలం 12 గంటలు మాత్రమే ఉంటుందని, ఈ విధంగా మొత్తం మీద చూస్తే బొగ్గు అమ్మకం ద్వారా లభించే లాభాలు దాదాపు 1 శాతం కన్నా తక్కువగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక రానున్న పోటీ మార్కెట్ లో నిలబడాలంటే సింగరేణి కార్మికులు యంత్రాలను పూర్తి సమయం వినియోగించాల్సిన అవసరం ఉందని, లేదంటే సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కార్మికులకు అన్ని



విషయాలు వివరించమని ఆదేశించిన నేపథ్యంలో ఈ వాస్తవాలు వెల్లడిస్తున్నామన్నారు.సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధర కోలిండియా ధర కన్నా ఎక్కువ ఉండటం వల్ల చాలామంది విద్యుత్తేతర వినియోగదారులు సింగరేణిని వదిలి కోల్ ఇండియా బొగ్గును కొనడానికి పోతున్నారని, ఇది ఒక ప్రమాద ఘంటిక అన్నారు. కనుక సింగరేణి ఉద్యోగులంతా డ్యూటీ సమయం 8 గంటలు పూర్తిగా సద్వినియోగం చేసుకొని, యంత్రాలను పూర్తిగా వినియోగిస్తూ ఉత్పత్తులు పెంచాలని ఉత్పాదకత పెంచాలని కోరారు. కంపెనీని కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్తు సింగరేణి కార్మికుల పైన అధికారులు పైన ఉందన్నారు. కార్మికులు కష్టపడటానికి సిద్ధంగా ఉంటారని, వారిని నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, చాలామంది అధికారులు టీమ్ వర్క్ గా పనిచేయటం లేదన్నారు. త్వరలో కంపెనీలో ఉన్న అందరూ అధికారులతో కూడా సమావేశం నిర్వహించి వాస్తవాలు వివరించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ విభాగాలు అధికారులు కూడా విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్టు గమనించానని అటువంటివారిని ఉపేక్షించ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య కార్మిక సంఘం తరఫున ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ , మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను లాభాల బాటలో తీసుకెళ్లడం కోసం తమ యూనియన్ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. సింగరేణి సంస్థ నష్టాలు ఉన్నప్పుడు లాభాల్లోకి తీసుకురావడానికి కార్మికులంతా కలిసి యాజమాన్యంతో సహకరించారని, ఇప్పుడు కూడా అటువంటి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించారు. జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం సింగరేణి భవన్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు.

## గోపికలు పూజించిన ద్వాపర కాలం నాటి కాత్యాయనీదేవి ఆలయం..
### నేటికీ కోరిక కోర్కెలు తీర్చే అమ్మవారు.. ఎక్కడంటే



నవరాత్రులలో అమ్మవారి వివిధ రూపాలను పూజిస్తారు. వీటిలో తల్లి కాత్యాయని రూపం కూడా ఒకటి. ఢిల్లీకి సమీపంలో కాత్యాయని దేవి ఆలయం ఉంది. ఈ ఆలయంలోని అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఎప్పుడూ ఖాళీ చేతులతో తిరిగి రాలేదని చెబుతారు. అయితే ఈ కాత్యాయనీ దేవి ఆలయం కంటే ముందు కన్నయ్య దేవుడి నివాసమైన బృందావనంలోని కాత్యాయనీ మాత ఆలయం కూడా ఉంది. ఈ ఆలయం ఇప్పటిది కాదు ద్వాపర యుగం నాటిది అని నమ్మకం. ఈ ఆలయంలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని ద్వాపర యుగంలో గోపికలు స్వయంగా తమ చేతులతో తయారు చేశారని నమ్మకం. ఇక్కడ అమ్మవారిని పూజించిన తరువాత అమ్మ దయతో శ్రీకృష్ణుడిని తమ వరుడిగా కోరుకున్నారు. గోపికలు కోరిక నెరవేరింది. అనంతరం ఈ ఆలయం మునులు, సాధువులు తపస్సు చేసే ప్రదేశంగా మారింది. ఈ ప్రదేశంలో తపస్సు చేసి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. శ్రీమద్ భగవత్ పురాణంలో ఉన్న ఈ ఆలయ ప్రస్తావన గురించి తెలుసుకుందాం.. శ్రీమద్ భగవత్ కథ ప్రకారం, శ్రీకృష్ణుడు 11 సంవత్సరాల 56 రోజులు బృందావనంలో ఉన్నాడు. బృందావనంలో కన్నయ్య గోపికలతో ఆడుకుంటూ బాల్యాని గడిపాడు. గోపికల మనస్సులలో కృష్ణుడిని భర్తగా పొందాలనే కోరిక పుట్టింది. దీంతో గోపికలు ప్రతిరోజు ఉదయం బ్రహ్మ మూర్హుతంలో నిద్రలేచి యమునా నదిలో స్నానం చేసి, కాత్యాయనీ మాత విగ్రహాన్ని తమ చేతులతో తయారు చేసి,'కాత్యాయనీ మహామాయే మహాయోగిన్యాధీశ్వరీ' ఎ నంద గోపసుతం దేవిపతిం మే కురు తే నమఃనంద్ గోప్సుతం దేవిపతి మే కురు తే నమః.' అనే మంత్రములతో పూజించారు. గోపికల కోరికలు ఎలా నేరవేరిందంటే : కన్నయ్య గోపికల ఆరాధనకు సంతోషించాడు. అఘాసురుడిని సంహరించిన తరువాత ఒక సంవత్సరం విరామం ఉన్నప్పుడు భగవానుడు స్వయంగా బృందావనంలోని గోవులందరికి కాపరిగా మారాడు. ఆ సమయంలో శ్రీమద్ భగవత్ కథ ప్రకారం గోపికలందరినీ వివాహం చేసుకున్నాడు. దీనికి బృందావనంలో 11 సంవత్సరాల 56 రోజులు గడిపాడు. ఆ తర్వాత కన్నయ్య స్వయంగా కంసుడిని చంపడానికి మధురకు వెళ్ళే సమయం ఆసన్నం అయిందని గుర్తించి.. కన్నయ్య ఈ ఆలయానికి వచ్చి కంసుడి వధ గురించి తెలిపుతూ ఆచారాల ప్రకారం తల్లిని స్తుతించాడు. తరువాత, చాలా మంది ఋషులు ఈ ప్రదేశంలో మాతృమూర్తిని పూజించి, కోరుకున్న ఫలితాలను సాధించారు. శక్తిపీఠం మాతృ దేవత ఆలయం : దేవీ పురాణం,మార్కండేయ పురాణం ప్రకారం ఈ ఆలయం సతీదేవి జుట్టు పడిపోయిన ప్రదేశం. కనుక ఈ ప్రదేశం శక్తిపీఠం కూడా. నేటికీ ఇక్కడ అమ్మవారిని నిర్మలమైన మనసుతో 'కాత్యాయనీ మహామాయే మహాయోగిన్యాధీశ్వరీ అని ప్రార్థిస్తే కోరిన కోర్కెలు తీరతాయని నమ్మకం. ముఖ్యంగా వివాహంలో అడ్డంకులు ఎదుర్కనే వారు, వారి జాతకంలో ఉన్న గ్రహ దోషాల కారణంగా దాంపత్య జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొనే వారు ఈ ఆలయంలో పూజలు చేయడం ద్వారా శుభ ఫలితాలను పొందుతారు. కాత్యాయని మాత ఎవరు? దేవి భగవత్ కథనం ప్రకారం కాత్య ఋషి గోత్రంలో కాత్యాయన అనే మహర్షి ఉండేవాడు. మహర్షి భగవతీ దేవి కోసం చాలా తపస్సు చేశాడు. అతని తపస్సుకు సంతోషించిన శక్తిస్వరూపిణి మహర్షికి ప్రత్యక్షమై వరం కోరమని కోరింది. ఆ సమయంలో మహర్షి ఆ తల్లి రూపానికి ముగ్ధుడై ఆమెను కూతురి రూపంలో పొందాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు.మహర్షి కోరిక మేరకు ఆ ఇంటి జన్మించిన అమ్మవారు కాత్యాయనీ దేవిగా భక్తులతో పూజలను అందుకుంటుంది.

## కామారెడ్డి జిల్లా లైబ్రరీ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కి న్యాయవాదుల సన్మానం

**కామారెడ్డి,అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియామకమైన మద్ది చంద్రకాంత్ రెడ్డి ని కామారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు గజ్జల బిక్షపతి, అతిమాముల శ్రీధర్ లు గురువారం ఆయన నివాసంలో కలిసి అభినందించారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లాలోని న్యాయవాదులు, మేధావుల సలహాలు పాటిస్తానని పేర్కొన్నారు.



## వార్ 2 అసలు ఘట్టానికి సిద్ధమైన తారక్

'దేవర' మూవీ కమర్షియల్ సక్సెస్ దిశగా దూసుకుపోతోంది. దీంతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమాకి మిశ్రమ స్పందనలు వచ్చిన కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. డీసెంట్ కలెక్షన్స్ తో మూవీ థియేటర్స్ లో కొనసాగుతోంది. దసరా ఫెస్టివల్ వరకు 'దేవర' మూవీ సందడి ఉంటుందని మేకర్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. ఇక లాంగ్ రన్ లో ఈ సినిమాకి 600 వరకు కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే 'దేవర' మూవీ టెన్షన్ తగ్గిపోవడంతో ఎన్టీఆర్ నెక్స్ట్ సినిమాల షూటింగ్ పై ఫోకస్ చేయబోతున్నాడు. మొదట హిందీ డెబ్యూ మూవీ 'వార్ 2' షూటింగ్ లో జాయిన్ కాబోతున్నారు. ఈ నెలలోనే 'వార్ 2' మూవీ కీలకమైన క్లైమాక్స్ సన్నివేశాలు షూటింగ్ ప్రారంభం కాబోతోందని తెలుస్తోంది. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ దానికి సంబందించిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ లో స్పై థ్రిల్లర్ సిరీస్ లో భాగంగా ఈ మూవీ తెరకెక్కుతోంది. 'వార్' మూవీ సీక్వెల్ గా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఇక ఈ చిత్రంలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మధ్య అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయంట. ఎన్టీఆర్ క్యారెక్టర్ కాస్త గ్రే షేడ్స్ లో ఉంటుందనే మాట వినిపిస్తోంది. త్వరలో ఈ మూవీ క్లైమాక్స్ సన్నివేశాలని షూట్ చేయబోతున్నారంట. ఎన్టీఆర్ తో పాటు హృతిక్ రోషన్ మీద ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ ని తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఈ 'వార్ 2' తో ఎన్టీఆర్ కి బాలీవుడ్ లో గ్రాండ్ ఎంట్రీ లభిస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలో ఎన్టీఆర్ పెర్ఫార్మెన్స్ కి నార్త్ ఇండియన్ ఆడియన్స్ భాగా కనెక్ట్ అయ్యారు. 'దేవర' మూవీకి కూడా బాలీవుడ్ లో మంచి ఆదరణ లభిస్తోందనే మాట వినిపిస్తోంది. అయితే 'వార్ 2' తో హిందీ బెల్ట్ లో స్ట్రాంగ్ మార్కెట్ ని ఎన్టీఆర్ క్రియేట్ చేసుకోవడం గ్యారెంటీ అని అంటున్నారు. ఈ చిత్రం తర్వాత బాలీవుడ్ దర్శక, నిర్మాతలు ఎన్టీఆర్ తో స్ట్రైట్ హిందీ సినిమాలు చేయడానికి ఆసక్తి చూపించే అవకాశం ఉంది. 'వార్ 2' షూటింగ్ కంప్లీట్ అవ్వగానే, వచ్చే ఏడాది నుంచి ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' పైన తారక్ ఫోకస్ చేసే అవకాశం ఉంది. అది సెట్స్ పైన ఉండగానే 'దేవర 2' కూడా స్టార్ట్ చేయొచ్చని టాక్.

## ది రాజా సాబ్.. డార్లింగ్ ఫ్యాన్స్‌కు క్రేజీ అప్డేట్!

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. మారుతీ దర్శకత్వంలో ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం "ది రాజా సాబ్". ఇదొక రొమాంటిక్ హారర్ కామెడీ. డార్లింగ్ తన కెరీర్ లోనే తొలిసారిగా ఇలాంటి జోనర్ లో నటిస్తున్నారు. ఇందులో ఆయన సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, ఫ్యాన్ ఇండియన్ గ్లింప్స్ ఫ్యాన్స్ ను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఇప్పుడు వారిని మరింత ఎగ్జైట్ చేసే ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'ది రాజా సాబ్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. నవంబర్ నెలాఖరులోపు తన పోర్షన్ షూటింగ్ మొత్తం పూర్తి చేసి, తన కొత్త సినిమా సెట్స్ లో అడుగుపెట్టాలని ప్రభాస్ నిర్ణయించుకున్నాడట. ప్రస్తుతం హైదరాబాద్ నగర శివార్లలో వేసిన ఓ భారీ సెట్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ లో ప్రభాస్ మీద ఓ కీలకమైన అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేస్తున్నారని సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాలో హైలైట్ గా నిలుస్తుందని అంటున్నారు. 'రాజా సాబ్' హార్రర్ కామెడీ కాబట్టి గ్రాఫిక్స్ కి అధిక ప్రాధాన్యత ఉండనుంది. వీలయినంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ మీదకు వెళ్ళాలని ప్లాన్ చేసుకున్నారు మారుతి. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసారు. ప్రభాస్ ఎపిసోడ్‌లు, సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయి. నిన్న డైరెక్టర్ బర్త్ డే సందర్భంగా సెట్స్ నుంచి షూటింగ్?కు సంబంధించిన ఓ మేకింగ్ వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా చిత్రీకరణ చేస్తున్నట్లు ఈ వీడియో చూస్తే అర్థమవుతుంది. చివర్లో హీరో ప్రభాస్.. మారుతి భుజంపై చేయి వేసి నిలబడిన స్టిల్ హైలైట్?గా నిలిచింది. 'ది రాజా సాబ్' సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ వంటి ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రూపొందుతున్న ఈ సినిమాకి ఎస్. థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మూవీ థియేట్రికల్ రైట్స్ ని మైత్రీ మూవీ మేకర్స్ సొంతం చేసుకుందని టాక్. రాజా సాబ్ షూటింగ్ పూర్తి చేసిన తర్వాత ప్రభాస్ 'ఫౌజీ' సెట్స్‌లో జాయిన్ అవుతాడు. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

## యానిమల్ బ్యూటీ..
## కాబోయేవాడు ఇలా ఉండాలి



సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రంలో రణబీర్ సరసన నటించింది త్రిప్తి డిమ్రీ. ఓవర్ నైట్ లో అసాధారణ పాపులారిటీ సంపాదించింది. అప్పటి నుండి ఈ బ్యూటీ వెంటపడేవాళ్లు ఎక్కువయ్యారు. సూట్ కేసులతో నిర్మాతలు అడ్వాన్సులు అందిస్తున్నారు. కొత్త ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ఇటీవల బ్యాడ్ న్యూజ్ లో నటించింది. ఈ సినిమా కూడా చెప్పుకోదగ్గ విజయం సాధించింది. మునుముందు వరుసగా సినిమాలు రిలీజ్ కానున్నాయి. వీటిలో త్రిప్తీ గ్లామర్ షో పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక వ్యక్తిగత విషయాలు టచ్ చేస్తే... త్రిప్తీ చాలా కాలంగా సామ్ మర్చంట్‌తో రిలేషన్ లో ఉందన్న కథనాలొచ్చాయి. కానీ దానిని ఈ భామ కన్ఫామ్ చేయలేదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన లవ్ లైఫ్ గురించి మాట్లాడింది. తనకు కాబోయేవాడు ఎలా ఉండాలో కూడా ఈ సందర్భంగా ప్రస్థావించింది. ఇంతకీ త్రిప్తీకి కాబోయేవాడు ఎలా ఉండాలి? అంటే... 1993 రొమ్-కామ్ కభీ హాన్ కభీ నాలో షారుఖ్ ఖాన్ తన ప్రియురాలిపై ఎలాంటి ప్రేమను కనబరుస్తారో అలాంటి స్వచ్ఛమైన ప్రేమను అనుభవించాలనుకుంటున్నట్లు పేర్కొంది. ధూమ్‌లో ఉదయ్ చోప్రా పాత్రలాగే తాను కూడా ఉంటానని త్రిప్తీ దిమ్రీ పేర్కొన్నారు. మెయిన్ ఫిల్మీన్ వాలీ రొమాంటిక్ హన్ అని త్రిప్తీ డిమ్రీ తన యూట్యూబ్ ఛానెల్‌లో రణ్‌వీర్ అల్లాబాడియాతో ఇంటరాక్షన్‌లో చెప్పారు. షారుఖ్ ఖాన్- సుచిత్రా కృష్ణమూర్తిల కభీ హాన్ కభీ నా తనకు ఇష్టమైన రొమాంటిక్ సినిమా అని పేర్కొంది. రొమాంటిక్ కామెడీలో కింగ్ ఆఫ్ రొమాన్స్ పాత్ర గురించి మాట్లాడుతూ..ఆ సినిమాలో ఉన్న అమాయకత్వం నిజమైన ప్రేమకు చిహ్నం అని పేర్కొంది. SRK పాత్ర (సునీల్)కు అన్నపై ఉన్న ప్రేమ స్వచ్ఛమైనది.. అమాయకమైనది.. అందువల్ల కాబోయే వాడి నుంచి అలాంటి ప్రేమను పొందాలనుకుంటోంది. నిజానికి మన మనసుకు దగ్గరయ్యే వాడిని ఎప్పటికీ కనుగొనలేమని త్రిప్తీ అంది. ప్రతి ఒక్కరిలో లోపాలు ఉన్నాయని..తనకు కూడా కొన్ని ఉన్నాయని పేర్కొంది. కానీ ఒక జంట ఇలాంటి వాటిని దాటి వెళ్ళే విధానం, ఒకరికొకరు రాజీపడటం, అర్థం చేసుకోవడం, మంచిపై దృష్టి పెట్టడం ముఖ్యం.. అని అంది. అదే ఇంటర్వ్యూలో త్రిప్తీ తాను సంబంధాల విషయంలో ఎప్పుడూ సీరియస్‌గా ఉంటానని, 2004 యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ధూమ్ 2లోని ఉదయ్ చోప్రా పాత్ర సబ్ ఇన్‌స్పెక్టర్ అలీ అక్బర్ ఫతే ఖాన్‌తో ఎలా ప్రవర్తిస్తుందో అలానే ఉంటానని అంది. తాను ప్రేమించే యువతితో పిల్లల్ని కనాలని కలలు గనే కుర్రాడిగా ఉదయ్ చోప్రా పాత్రను ధూమ్2 లో చిత్రీకరించారు.

# ఐదు ఎకరాల ప్రభుత్వ భూమినే ఆక్రమించిన ఇంతేరు భూకబ్జాదారుడు




**కృత్తివెన్ను,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** మండలంలో గల ఇంతేరు గ్రామంలో షుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆ గ్రామానికే చెందిన పెదసింగు రాంబాబు అనే ఓ ప్రబుద్ధుడు దౌర్జన్యంగా ఆక్రమించి గట్లు వేస్తూ ఉండగా గ్రామస్తులు అతనిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పెద్దసింగు రాంబాబుకి మరియు గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది గ్రామమంతా యుద్ధ వాతావరణమే నెలకొంది అయినప్పటికీ సదరు భూకబ్జాదారుడు అయిన రాంబాబు ఆ భూమి తనదేనంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించాడు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా సర్వే నంబరు 1 లో గల భూమికి పట్టాలు ఇప్పిస్తాను అంటూ కొంత మంది గ్రామస్తుల వద్ద నుంచి ఒక్కొక్కరి దగ్గర 1 లక్ష నుంచి 3 లక్షల రూపాయల వరకు నగదు వసూలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు అంతేకాదు తాము అతడి చేతిలో అతడి మాయమాటలకు మోసపోయినట్లు బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు చివరికి కృత్తివెన్ను మండలం తహసిల్దారు ఆదేశాల మేరకు రెవిన్యూ డిపార్ట్మెంట్ రంగంలోకి దిగి పరిస్థితిని చెక్కబెట్టారు. సర్వేనెంబర్ 1 లో గల ఆక్రమిత ఐదు ఎకరాల భూమి గవర్నమెంట్ వారిదేనంటూ భూ సంబంధిత రికార్డులు తిరగేసిన రెవిన్యూ సిబ్బంది తేల్చి చెప్పారు. సదరు ఆక్రమిత భూమి ప్రభుత్వం వారికి సంబంధించిందంటూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరూ ఆ స్థలంలోనికి ప్రవేశించరాదని ఎట్టి నిర్మాణ చర్యలు చేపట్టినా ఆక్రమించినా చట్ట పరంగా శిక్షార్హులవుతారని కృత్తివెన్ను మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ కు చెందిన స్థానిక వీ ర్ ఓ మావుళ్ళరావు వీఆర్ఏలతో కలిసి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కొసమెరుపు ఏమిటంటే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఈ భూ బకాసురుడు ఆ గ్రామ సర్పంచ్ సోదరుడు అవడం.... మరి ఈ ఆక్రమణల వెనుక రాజకీయపరమైనటువంటి అంశాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ అంశంపై రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు విచారణ జరిపి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సేవలో ఐజి అశోక్ కుమార్



**మోపిదేవి/అవనిగడ్డ: అక్టోబరు 10 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్ , ఎస్పి గంగాధరరావు తో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఐ.జి అశోక్ కుమార్ కు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యం లో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తొలుత జిల్లా ఎస్పీ గంగాధరరావు తో కలిసి ఐ.జి అశోక్ కుమార్ ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో కొలువైన శ్రీ స్వామి వారిని దర్శించుకొగా, ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఐ.జి అశోక్ కుమార్, ఎస్పీ గంగాధరరావు లను ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, మోపిదేవి స్టేషన్ కు సంబంధించిన సేవలు చల్లపల్లి స్టేషన్ లో జరుగుతున్నాయన్నారు. త్వరలోనే మోపిదేవి స్టేషన్ కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి, పూర్తి స్థాయిలో మోపిదేవి స్టేషన్ పనిచేస్తుందన్నారు. ఉన్నతాధికారుల అనుమతులు పూర్తికాగానే మోపిదేవి స్టేషన్ లో అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని అశోక్ కుమార్ వెల్లడించారు. అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్, చల్లపల్లి సిఐ ఈశ్వరరావు , ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం నాగాయలంక స్టేషన్ పరిశీలనకు వెళ్ళారు.

# వ్యర్థాలు రవాణా చేసే వాహనాలు, యజమానులపై కేసులు నమోదు చేసిన ఎస్ ఐ కట్టా శారదా సతీష్



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** నీలి విప్లవం వచ్చిన తర్వాత కొల్లేటి పరివాహక ప్రాంతమైన లంక గ్రామాల లోనూ మరియు గుడిపాడు తదితర గ్రామాలలో కొంతమంది దురాశ పరులు చేపల చెరువులకు వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై వ్యర్థాలను రవాణా చేసే వ్యక్తులను వారి యొక్క ఆటలకు పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ అడ్డుకట్ట వేశారు. గురువారం రాబడిన సమాచారం మేరకు వారి యొక్క సిబ్బందితో గుడిపాడు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ట్రాక్టర్ లో చికెన్ వ్యర్థాలను చాపల చెరువులకు సరఫరా చేస్తున్నటువంటి ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకుని డ్రైవర్లు , చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకొని ఎస్సై కట్టా శారదా సతీష్ కేసులు నమోదు చేశారు.

# పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** కాకినాడ బోట్ క్లబ్ ఎదురుగా గల కృషి భవన్ నందు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో రానున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థికి మద్దతుగా పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు, శ్రేణులు జన సైనికులకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అక్టోబర్ 21- 2021 నాటికి డిగ్రీ) పట్టా పొందిన (Graduation) ఆ గ్రామాల కూటమి పార్టీల అధ్యక్షులు బాధ్యత వహించి ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుకాకినాడ రూరల్ టీడీపీ కో- ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు,వాసిరెడ్డి యేసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వర రావు, బొల్ల కృష్ణ మోహన్, బీజేపీ నాయకులు రంబాల వేంకటేశ్వర రావు, పితాని లీల, జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు కరెడ్ల గోవిందు,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరంగు శ్రీనివాస్,టీడీపీ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు రామదేవు సీతయ్య దొర, కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న జనసేన,టీడీపీ, బీజేపీ పార్టీల రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల, గ్రామ స్థాయి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, జన సైనికులు,వీర మహిళలు,కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనివేళలు పాటించకపోవడంపై మంత్రి ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

కోసం వాడుకుంటున్న తీరుపై మంత్రి పలు ప్రశ్నలు అడిగారు. ఈ యాప్ ద్వారా సెప్టెంబరు నెలలో నమోదైన హాజరును మంత్రి పరిశీలించారు. ఉన్నతాధికారుల స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణకు అవసరమైన కొన్ని మార్పుల్ని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు నిర్ణీత వేళల మేరకు విధులు నిర్వహించకపోయినా, అనుమతి లేకుండా గైరు హాజరైనా ఒక రోజు జీతం కోత విధిస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ఈ యాప్‌ను మరింత మెరుగుపర్చి పనివేళల్ని ఉల్లంఘించే సిబ్బందికి ఆ మేరకు సమాచారంతో పాటు ఆటోమేటిక్ గా షోకాజ్ జారీ చేసే విధంగా యాప్‌లో మార్పులు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# మా గ్రామంలో సమస్యలు పరిష్కరించండి

● విద్యుత్ శాఖ అధికారులకు వేములపల్లి శ్రీనివాసరావు వినతి



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** వేలేరు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లో 5 మెగా వాట్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్ డామేజ్ అయిన సందర్భంగా దాని స్థానం లో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం కోసం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుంచి వివిధ హోదాలో ఉన్నటువంటి అధికారులు గురువారం వచ్చి పరిశీలించారు. డి ఇ టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్, మచిలీపట్నం సుధాకర్ , హనుమాన్ జంక్షన్ ఏ డి.ఇ , బి. శ్రీనివాస రావు , ఎలక్ట్రికల్ ఏఈ-వీరవల్లి యు. మురళీకృష్ణ తో పాటు గ్రామంలో రైతులు అందరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమైక్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ బోర్లు వద్ద ఒక స్తంభానికి ఒక స్తంభానికి మధ్య ఎక్కువ దూరం ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలుగుతుందని సమావేశంలో తెలియచేశారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ లో వైర్లు మరియు ఆయిల్ దొంగతనం జరిగినప్పుడు గత ప్రభుత్వంలో ఐదు నుంచి ఆరు నెలల కాలం కొత్త ట్రాన్స్ఫార్మర్ రావటానికి ఆలస్యం అయ్యేదని పంట నష్టం జరిగిందన్నారు. రైతులకు మరల అటువంటి సమస్య జరగకుండా సాధ్యమైనంత త్వరలో 24 గంటల్లో ట్రాన్స్ఫార్మర్ ఇప్పించవలసిందిగా కోరారు.పోలీస్ వారు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో చాలా ఆలస్యం అవుతుంది కనుక ఎఫ్ఐఆర్ లేనిదే మేము ట్రాన్స్ఫర్ ఇవ్వలేమని విద్యుత్ శాఖ వాళ్ళు ఆలస్యం చేసినందున, ఆ సమస్యని మరోసారి రాకుండా చూడాలని కోరారు. వ్యవసాయ బోర్లు వద్ద ఉన్నటువంటి కాపర్ ట్రాన్స్ఫారాలు ఈ గ్రామంలో ఇంకా సుమారుగా 15 చోట్ల ఉన్నాయని తెలిసింది. వాటిని పూర్తిగా మార్చేసి అల్యూమినియం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే ఈ దొంగతనాన్ని కొంతవరకు అరికట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సబ్ స్టేషన్లో వాటి యొక్క సామర్థ్యాన్ని బట్టి రోలింగ్ స్టాక్ ట్రాన్స్ఫారాలు 5 నుంచి 10 ట్రాన్స్ఫార్మర్లు అదనంగా నిలువ ఉంచేవారు. ఇప్పుడు కూడా మంచినీటి బోర్లు వద్ద గానీ, మరి ఏదైనా అత్యవసరంగా కావాల్సి వచ్చినప్పుడు వెంటనే ట్రాన్స్ఫార్మర్ పాతది తీసేసి కేవలం ఒక పూటలోనే ట్రాన్స్ఫార్మర్ ఇచ్చే ఏర్పాటు చేయమని కోరారు. మెట్ట ప్రాంతం కనుక పూర్తిగా కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం మరియు మంచి నీటి అవసరం ఉంది కాబట్టి మళ్లీ రోలింగ్ స్టాక్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యని ఎదుర్కోవచ్చని తెలియజేశారు. వేలేరు గ్రామంలో 1400 పైగా ఇంటి సర్వీసులు, 350కు పైగా బోర్ సర్వీస్లు ఉన్నాయి. కేవలం ఒక్క లైన్మెన్ ఉండటం వల్ల చాలా ఇబ్బంది పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్నారు. ఏదైనా సరే ఒక విద్యుత్ సమస్య అంతరాయం ఏర్పడినప్పుడు ఒక వ్యక్తి వలన ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి మరొక వ్యక్తిని అతి త్వరగా ఇక్కడ ఉన్న పోస్టును ఫిల్ చేసి ఏర్పాటు చేయమని డి ఇ , టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్ వారి ద్వారా ఎస్ ఈ మచిలీపట్నం, డి ఇ , గుడివాడ వారికి ఈ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అధికారుల ఆదేశాల ప్రకారం, నేను ఇక్కడికి రావటం జరిగింది. ఈ ప్రాంతం ఎప్పటినుంచో నాకు పరిచయం ఉంది మరియు యంత్రాంగం బాగా పని చేస్తుందని, మీరు అడిగినటువంటి సమస్యలు అన్నీ కూడా గ్రామానికి మరియు రైతులకు చాలా ముఖ్యమైనవి, ఆర్ డి ఎస్ ఎస్ స్కీములో అవసరమైనటువంటి అన్ని కూడా ఏర్పాటు చేస్తామని, మీరు అడిగినటువంటి సమస్యలు కూడా వారం రోజుల్లో ఎస్ఇ దృష్టిలో పెట్టి వారితో మీటింగ్ ఏర్పాటు చేసి పరిష్కారం చేస్తామని తెలియజేశారు.

# శిక్షణ కుర్చీలకేనా....?

● వెలవెలబోయిన రిఫ్రెషర్ శిక్షణ తరగతులు





**జి.కొండూరు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో ఏపిఎస్ఐఆర్ డిపిఆర్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న రిఫ్రెషర్ శిక్షణతరగతులు గురువారం వెలవెలబోయాయి.ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు హాజరు కాకపోవడంతో శిక్షణ కుర్చీలకేనా....? అన్నట్లుగా ఉంది.మండలంలోని 22 గ్రామ పంచాయితీల నుంచి 22మంది ఉప సర్పంచ్ లు, పంచాయితీ పాలక వర్గ సభ్యుల నుంచి ఇద్దరు చొప్పున 44 మంది శిక్షణతరగతులు హాజరు కావల్సి ఉంది.అయితే మొదటి రోజు శిక్షణ తరగతులకు 50శాతం మంది మాత్రమే హాజరయ్యారు.రెండవ రోజు పట్టుమని 10మంది కూడా హాజరు కాలేదు.శిక్షణ తరగతుల్లో గ్రామ సచివాలయం సిబ్బం ది మాత్రం కనిపిస్తున్నారు.

**ముగిసిన రిఫ్రెషర్ శిక్షణతరగతులు :** ఏపిఎస్ఐఆర్ డిపిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిఫ్రెషర్ శిక్షణతరగతులు గురువారం ముగిశాయి.ఈ నెల 9వ తేదీ ప్రారంభమైన శిక్షణతరగతులలో మండలంలోని 22 గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్ లకు,ఒక్కొక్క పంచాయితీ లో ఇద్దరు వార్డుసభ్యులకు పారిశుధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్,జిపిడిపి స్ర్కూటీని మరియు స్ట్రీట్ లైటింగ్ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్ వ్యవహరించిన కవులూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1 ఐ.రామచంద్రరావు అవగాహన కల్పించారు.కోర్స్ డైరెక్టర్ గా ఎంపిడివో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రామ కృష్ణ నాయక్, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ గా విస్తరణ అధికారి కె.శ్రీనివాసరావు ఉన్నారు.

# గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి - జిల్లా కలెక్టర్ బాలాజీ






**కంకిపాడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రజల అవసరాలకు అనుగుణంగా విజిబుల్ ఎసెట్స్ క్రియేట్ చేసే విధంగా పనులు చేపట్టాలని, ఈ విషయంలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ పం చాయతీరాజ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లాలోని ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీలు, పిఆర్ఏఈ, ఆర్డ బ్ల్యూఎస్ ఏఈ, డ్వామా ఏపీడిలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గురువారం కంకిపాడులో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో విజిబుల్ ఎసెట్స్ క్రియేట్ పి.ఆర్ యాప్ అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఈ వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పను లు గుర్తించడంలో మన ఆలోచనలు విస్తృతం కావాలని, క్రియేటివ్ గా ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలలో గుర్తించిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా చేపట్టాలన్నారు. అభివృద్ధి చేసిన పనులు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని, నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని అన్నారు. ప్రతి ఇల్లు, ప్రతి ఆస్తి పన్ను మదింపు చేయాలని, దీనిపై ర్యాండమ్ చెక్ చేయిస్తానని అన్నారు. ఏపీవో, ఏఈఆర్డబ్ల్యూఎస్, ఏఈపిఆర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు కలసి టీమ్ గా పనిచేయాలని, ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈనెల 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించి పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పరిపాలన ఆమోదం పొందిన పనులకు భూమి పూజ ద్వారా గ్రౌండ్ చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టాలన్నారు. చేపట్టే పనులు సమాచారంతో సిటిజన్ నాలెడ్జ్ బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. సిసి రోడ్లు ఎక్కువ కాలం మన్నాలంటే క్యూరింగ్ కరెక్ట్ గా చేయాలని, ఎన్ని రోజులు క్యూరింగ్ చేశారో స్వయంగా తనిఖీ చేసి ఆరా తీస్తామని అన్నారు. స్వచ్ఛతా హీ సేవ లో భాగంగా సఫాయి మిత్రలకు నిర్వహించిన వైద్య పరీక్షల మెడికల్ రిపోర్టు డిఎల్పిఓల వద్ద ఉండాలని, మెడికల్ టెస్ట్ లు చేసిన వారిని డాక్టర్కు చూపించాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో వచ్చిన అర్జీలు సత్వరమే నాణ్యతతో పరిష్కరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అర్జీ వచ్చిన వెంటనే అర్జీదారునితో ఫోన్లో మాట్లాడి సమస్య తెలుసుకోవాలని, తగిన విచారణ జరపాలని, పరిష్కార చర్యలు అర్జీదారులకు తెలియజేయాలని, తద్వారా రీ ఓపెన్ సమస్య ఉండదని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ వసూలైన పన్నుల నుండి 3 శాతం స్పోర్ట్స్ సెస్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీకి డిపాజిట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ జే అరుణ, జడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, పిఆర్ ఏఈలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో 21న ఐరన్ పైపుల వేలం

**విజయవాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** విజయవాడలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ఆసుపత్రి నందు నిరుపయోగమైన సుమారు 500 కేజీల ఇనుప పైపుల బహిరంగ వేలం కళాశాల ఆవరణలో ఈ నెల 21(సోమవారం)న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనే పాటదారులు ప్రిన్సిపల్, ప్రభుత్వ దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి పేరు మీద రూ. 500 డీడీ తీసి సమర్పించాలని సూచించారు. డీడీలు తీసిన వారు మాత్రమే బహిరంగ వేలం పాటలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు.

# శ్రీ విజయ అమలేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న కాగిత - కొనకళ్ల



**పెడన,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెడన మండలం నందిగామ పంచాయతీ దావోజీ పాలెం గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో శ్రీ విజయ అమలేశ్వరీ దేవి అమ్మవారిని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు గురువారం నాడు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనిఆశించారు.అమ్మవారి ఆశీస్సులు తీసుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. దావోజీ పాలెం గ్రామం కొనకళ్ళ బ్రదర్స్ అమ్మమ్మ స్వగ్రామం కావడంతో బంధుమిత్రులతో కాసేపు కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు డాక్టర్ అంకెం శ్రీనివాస్ సభ్యులు అంకెం కాళేశ్వరరావుఅంకెం శ్రీనివాసరావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య కూటమి నాయకులు అర్జా నగేష్ శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ కాగిత లక్ష్మీ నాగేశ్వరావు యరగని వీర రాఘవులు అనగాని అంకాలరావు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభించిన కమీషనర్ భావన



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** నగరవాసుల సౌకర్యార్థం కాకినాడ ఖిద్మత్ కమిటీ నిర్వహిస్తున్న ఉచిత అంబులెన్స్ సేవలు పునః ప్రారంభమయ్యాయి. గురువారం ఈ అంబులెన్స్‌లను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత సేవల వివరాలను కమిషనర్ భావన అడిగి తెలుసుకున్నారు.కమిటీ సభ్యులను అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# అలరించిన సత్కళావాహిని సంగీత కచేరీ



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంక్షేమ భక్త సంఘం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా సత్కళావాహిని సంగీత కచేరి అందరినీ ఆకట్టుకుంది.కాకినాడ జిల్లా కాకినాడ జగన్నాథపురం గుడిమెట్ల వారి వీధిలో వెలిసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్ర ,శని ఆదివారము అక్టోబర్ 11, 12, 13వ తేదీలలో అమ్మవారికి బంగారు చీర అలంకరణ. ఈ సంవత్సరం దసరా ఉత్సవాలలో అమ్మవారికి పట్టు చీర సమర్పించిన దాతలు బచ్చు నమ్మాళ్వార్ సునీత దంపతులు గౌరవ సలహాదారులు గ్రంధి నారాయణరావు కార్యవర్గమును నూతనంగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ వీరభద్రరావు,వైస్ ప్రెసిడెంట్ బోడా త్రినాధరావు,సెక్రటరీ మండవిల్లి వేణుగోపాల్, జాయింట్ సెక్రెటరీ గొల్లపూడి సుబ్రహ్మణ్యం, కోశాధికారి మండ రాజేష్,ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.వాసవి కన్యకా మండలి అనుబంధ సంస్థ దుర్గాష్టమి రోజున వార్షికంగా బాదం సూర్యనారాయణ మూర్తి అన్నపూర్ణ దంపతులు వారి చే అన్న సమారాధన జరుగుతుందిని దేవీ నవరాత్రులు పర్వదినం నందు అనేక సేవా కార్యక్రమాలు సంగీత కార్యక్రమాలు అమ్మవారి సన్నిధిలో మూలా నక్షత్రములో భాగంగా సరస్వతీ పూజా కార్యక్రమం నిర్వహించామన్నారు.

# మైసూరవారిపల్లికి..... ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ప్రాథమిక వైద్య శాల కోసం మాత్రం కారుమంచి నారాయణ స్థలం ఇస్తానన్నారు. ఆట స్థలం కోసం రూ. 20 లక్షలు సొంత ట్రస్ట్ నుంచి ఇచ్చేందుకు ముందుకు వచ్చాను. మిగిలిన మొత్తం దాతల సహకారం తీసుకోమని చెప్పాను. దసరా లోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని గ్రామ సభలో మాటిచ్చాము. రెండు రోజుల క్రితం కార్యాలయం అధికారులు ఆట స్థలం వ్యవహారంలో ముందుకు వెళ్లలేకపోతున్న విషయాన్ని తెలియపరిచారు. చివరికి రూ. 60 లక్షలు సొంత ట్రస్టు నుంచే ఇచ్చేయాలని నిర్ణయించాము. ఆట స్థలం కోసం పగడాల పద్మావతి భూమిని గుర్తించాము. ఆమె కూడా పిల్లల కోసం విక్రయించేందుకు ముందుకు రావడంతో కొనుగోలు చేసి పిల్లల కోసం ఆట స్థలం సమకూర్చాము" అన్నారు.

**స్థల విక్రేతలకు సత్కారం.. విద్యార్థులకు క్రీడా పరికరాలు..** మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆట స్థలం కోసం భూమి విక్రయించిన పగడాల పద్మావతి ని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీ బాల్, ఫుట్ బాల్, చెస్ బోర్డు తదితర క్రీడా పరికరాలు రెండు సెట్లు బహూకరించారు. విద్యార్థులు, స్థల విక్రేతలతోపాటు ఆట స్థలం ఏర్పాటుకు సహకరించిన పార్టీ నాయకులు, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ గారు, రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ , అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి , రాజంపేట సబ్ కలెక్టర్ నిదియా దేవి, మైసూరవారిపల్లి సర్పంచ్ కారుమంచి సంయుక్త, స్థల విక్రేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలి : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారీ గ్రామోత్సవ ఊరేగింపు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము.. ● భక్తులతో కలిసి ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే -20 వేల మందికి నవరాత్రుల అన్న సమారాధాన..




**గుడ్లవల్లేరు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం.. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడ్లవల్లేరు మండలం వేమవరంలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రుల గ్రామోత్సవ ఊరేగింపు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.. శాస్త్రోక్త పూజలతో గ్రామోత్సవ ఊరేగింపును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. భక్తులతో కలిసి, అమ్మవారి గ్రామోత్సవ ఊరేగింపులో ఎమ్మెల్యే రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరుగుతున్న అమ్మవారి గ్రామోత్సవ ఊరేగింపులో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎంతో వైభవంగా జరిగిన ఉత్సవాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము అన్నారు. 20వేల మందికి పెద్ద ఎత్తున అన్న సమారాధన ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ అధికారులు.. ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ.వో. ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, వల్లభనేని వెంకట్రావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), చేకూరు జగన్మోహన్రావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పొట్లూరి రవి, కొలా రాధాకృష్ణ, వల్లభనేని బాబురావు, కన్య భాస్కర్ రావు, నారగాని శ్రీను, కొప్పునేమి పిచెశ్వరావు, గరికిపాటి రాంబాబు, పెన్నేరు రమేష్, దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు చిట్టిబొమ్మ వీర రాజు, పామర్తి సత్య బాబు, అడపా డివిఎస్ చంద్ర శేఖర్ బాబు,మన్నెం వీరనరేంద్రరావు, వడ్లమూడి పద్మజ, ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, కొప్పినేని నాగ వెంకట లక్ష్మి, ఉస్తిల పావని, గుడ్లవల్లేటి వాణి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వం.. దుర్గాదేవి అలంకారం

● గుడులవాడ.. గుడివాడలో వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు.. భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు.. దుర్గమ్మ దర్శనంతో పులకించిపోతున్న భక్త జనం..








**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** గుడులవాడ గుడివాడలో శ్రీదేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి.. గురువారం అమ్మవారిని దుర్గాదేవి అలంకారంలో దర్శనమిస్తున్నారు. ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక శ్రీ రాజ్యలక్ష్మి శరన్నవరాత్రి దసరా సందర్భంగా ఈరోజు అమ్మవారు శ్రీ సౌభాగ్యలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చుచున్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన ఉపాలయం అయిన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఈ రోజు అలంకరణ శ్రీ ధాన్యలక్ష్మి దేవీ గాను.. శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు మహా చండీయాగము పూజా కార్యక్రమం నిర్వహించారు.. 8వ రోజుకు చేరుకున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు.. ప్రసిద్ధి గాంచిన వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రీ కనకదుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. గుడివాడ శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం చిన్న శివాలయంలో శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. అలాగే నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో.. శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. చిన్న ఎరుకపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు కనకదుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దవీధి శ్రీ వడ్డపోలమాంబ ఆలయము నందు రెల్లి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రులు 8వ రోజుకు చేరుకున్నాయి. నేడు అమ్మవారు శ్రీ కనకదుర్గ దేవిగా భక్తులకు దర్శనం అవ్వడం జరిగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో వైభవంగా అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్థానిక నక్కల కాలువ గట్టు పిన్నమనేని నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు కనకదుర్గ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అమ్మవారి నగరోత్సవం నిర్వహించి ఉయ్యాల సేవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో అంధ విద్యార్థుల గురించి ప్రత్యేక అవగాహన సదస్సు




**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవా సంస్థ వారీ ఉత్తర్వుల ప్రకారం.. ది చైర్మన్, మండల న్యాయ సేవాధికార కమిటీ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు ప్రపంచ మానసిక వికలాంగుల ఆరోగ్య దినోత్సవంను మరియు బాలకార్మికుల గురించి ముఖ్యంగా అంధ విద్యార్థుల గురించి గవర్నమెంటు ఏరియా ఆసుపత్రి నందు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో రోగులకు అందుతున్న వసతి సౌకర్యాలు, డాక్టర్ల పర్యవేక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు మానసిక వికలాంగులు పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలనీ, వారి పట్ల దయా దాక్షిణ్యాలు కలిగి ఉండాలనీ సూచించారు. మన పరిసరాలలో ఎవరైనా అంధ విద్యార్థులు ఉంటే వారికి వ్రాయడం, చదవడం అలాగే వారికి జీవితం పట్ల దిశా నిర్దేశాలు చేయాలనీ పేర్కొన్నారు. ఎవరూ కూడా వారిని హేళనగా చూడరాదని, వారి పట్ల వివక్ష చూపకూడదని ఎవరైనా వాటిని ఉపక్రమిస్తే వారికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గవర్నమెంటు హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిరాదేవీ, పానెల్ లాయర్లు పి.వి.రాజు, రఫీ, కుటుంబరావు, లక్ష్మీనారాయణ, సూర్య, శివరామక్రిష్ణ మరియు పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ వారోత్సవాల సందర్భంగా.. 5స్టార్, సుకన్య మరియు భీమా గ్రామాల ప్రకటన..



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పోస్టల్ వారోత్సవాల సందర్భంగా గురువారం శింగరాయపాలెంలో ప్రజలతో పోస్ట్ ఆఫీస్ భాగస్వామ్యపు సమావేశము.. స్థానిక శింగరాయపాలెం టెంపుల్ లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గుడివాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ చల్లా అప్పారావు మాట్లాడుతూ చాలా తక్కువ మొత్తముతో భారత ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా అమలు చేయబడుతున్న అద్భుతమైన ఇన్సూరెన్స్ మరియు పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలనీ కోరారు. ప్రజలకు అన్ని సౌకర్యాలతో చక్కగా పనిచేస్తున్న శింగరాయపాలెం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను మరియు నూజివీడు పరిధిలో పోలవరం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను మరియు నందివాడ మండలం లోని తుమ్మలపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీసు లను 5 స్టార్ గ్రామీణ పోస్ట్ ఆఫీసులుగా ప్రభుత్వం గుర్తించినట్లు వారు తెలియజేశారు. అదేవిధంగా ఆడ బిడ్డలకు ఆర్థిక స్వావలంబన కలుగ చేయుట కొరకు సంపూర్ణ సుకన్య గ్రామాలుగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామాలలో ఏ ఒక్క ఆడబిడ్డ ఈ ఆర్థిక ప్రయోజనం పొందకుండా ఆగిపోకూడదని సుకన్య సమృద్ధి గ్రామాలుగా 15 గ్రామాలను వారు ప్రకటించడం జరిగింది. అదేవిధంగా ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ పోస్టల్ భీమా మరియు ఇతర యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సదుపాయాలని ఉపయోగించుకుని తమ కుటుంబానికి ఆసరాగా ఉండాలనే ఉదేశ్యంతో కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని, గుడివాడ డివిజన్ పరిధిలో 3 గ్రామాలను సంపూర్ణ బీమా గ్రామాలుగా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు, పోస్టల్ అధికారులు, గుడివాడ మరియు కైకలూరు పోస్టల్ ఇన్స్పెక్టర్లు మరియు గ్రామీణ పోస్టుమాస్టర్లు, అసిస్టెంట్ పోస్టుమాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్సి ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో "సామూహిక ఎలుకల నిర్మూలన"



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** రూరల్ మండలం బిల్లపాడు గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్రం (ఆర్బికె) నందు ఉదయం 11 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో జరిగిన పంటపొల్లాలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో రైతులందరికీ మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ వారు ఉచితంగా చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమనందు ఏ.ఈ.ఓ అనూష, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ప్రెసిడెంట్ నల్లారి శేషగిరి గారు, ఆర్.సి. ఉపద్రష్ట రాంబాబు, సభ్యులు పామర్తి కేశవరావు, కృష్ణంరాజు, మల్లంపల్లి వెంకట్రావు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మరో కోహినూరు వజ్రాన్ని కోల్పోయింది..



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రముఖ పారిశ్రామిక వేత్త భారతరత్న రతన్ టాటా మృతికి భారతీయ జనతా పార్టీ గుడివాడ పట్టణ అధ్యక్షులు అర్జున్ ఆయన మృతికి విచారం వ్యక్తం చేశారు. టాటా ఒక ప్రముఖ పారిశ్రామిక వేస్తే కాకుండా గొప్ప సమాజ సేవకులు అని, కరోనా టైం లో 1500 కోట్ల రూపాయలు విరాళాలని ప్రకటించి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. టాటా సంస్థ కుటుంబ వ్యాపార సంస్థ కాకుండా అనేక చారిటబుల్ ట్రస్ట్ లని నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పేదవాడి కలలను నిజం చేస్తూ లక్ష రూపాయలకే నానో కార్ని రిలీజ్ చేయటం ఒక్కటాటాలకే సాధ్యమైందని ప్రశంసించారు. టాటా సంస్థ తన ఆదాయంలో 65% విరాళాల రూపంలో అందిస్తుందని విరాళాలకి ఇంత శాతం సొమ్మని కేటాయించకుండా ఉండి ఉంటే ప్రపంచంలో అత్యధిక ధనవంతులు స్థానంలో టాటాలు కూడా ఉండి ఉండే వాళ్ళని ఇటువంటి గొప్ప వ్యక్తి మరణం దేశానికి తీరని లోటు అని ఆయనలాంటి సేవా దృక్పథం కలిగిన వ్యాపారవేత్తలు అతి కొద్ది మంది ఉంటారని టాటా సంస్థల్లో ఉద్యోగం లభించిన వారు ఒక ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం వచ్చిన వాళ్ళ లాగా వాళ్ల జీవితానికి భద్రత ఉండేదని ఇటువంటి గొప్ప వ్యక్తిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని యర్రపోతు అర్జున్ తన విచారం వ్యక్తం చేశారు.



ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన కర్రా ఏసుపాదం కుమారుడి వివాహానికి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న చిత్రం

-నూజివీడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :

# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు...

● దేశం గొప్ప మానవతా వాదిని కోల్పోయింది: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ● ప్రజా వేదిక కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము....కూటమి నేతలు

● ఉప్పు మొదలుకొని విమానయాన రంగం వరకు.... భారతదేశ అనువణువులో రతన్ టాటా ఉంటారు



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ గౌరవ ఛైర్మన్, పద్మ విభూషణ్ రతన్ టాటా గారి మరణం భారతదేశానికి తీరని లోటనీ, దేశం గొప్ప మానవతవా దిని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో స్వర్గీయ దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి రతన్ టాటా చిత్రపటానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ భారత పారిశ్రామికరంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఎంతో ఆదర్శంగా నిలిచారనీ కొనియాడారు. ఉప్పు మొదలుకొని, విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారన్నారు. కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయమని ఎమ్మెల్యే రాము కొనియాడారు. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందనీ, గుడివాడ నియోజకవర్గ ప్రజల తరఫున ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు చేపూరు జగన్మోహన్రావు,చాట్రగడ్డ రవి, సర్పంచ్ రాధాకృష్ణ, అందుగుల్ల యేసు పాదం, గోవాడ శివ, నిరంజన్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్



**కంకిపాడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం జాతీయ ఉపాధి హామీ పనులపై 16వ ప్రజా సామాజిక ఆడు తనిఖీలు నిర్వహించారు. దోమ పీడీ ఎన్.వి శివప్రసాద్ యాదవ్, అసిస్టెంట్ పీడీ ఎన్. వి నాంచారరావు ఆధ్వర్యంలో 1-04-2023 మరియు 31-04-2024 సంవత్సరములో మండలంలోని 20 గ్రామాల్లో 8.85 కోట్ల ఎన్ ఆర్ జి ఎస్ నిధులు వెచ్చించి చేసిన పిఆర్ బిల్డింగ్స్, సచివాలయం, ఆర్ బి కే, వెల్నెస్ సెంటర్స్,1194 పనులు పరిశీలించారు. తనిఖీల్లో లోపాలను గుర్తించి పెనాల్టీ రూపంలో 3 776 వేల రూపాయలు రికవరీ చేయాల్సిందిగా ఆడిట్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనూష, అంబుడ్స్ మెన్ కెవి శ్రీనివాసరావు, డి వి ఓ ఇంచార్జ్ సురేష్, ఎంజిఎన్ఆర్జిఎస్ కంకిపాడు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులకి ఎంపి కేశినేని చిన్ని తోపుడు బండ్లు అందజేత



**విజయవాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పశ్చిమ నియోజకవర్గంలో చిరు వ్యాపారం చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న ఇద్దరు చిరు వ్యాపారులకి గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తోపుడు బండ్ల అందజేశారు. 54వ డివిజన్ వించిపేట లో నివసించే ఎమ్.తిరుపతమ్మ, 51వ డివిజన్ శ్రీనివాసమహల్ సెంటర్ కి చెందిన మావూరి వెంకట్రావు లకు కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు ఈ తోపుడు బండ్లను ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సొలంకి రాజు సహకారంతో ఎంపి కేశినేని శివనాథ్ లబ్ధిదారులకి అందించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు..పేద వారికి సాయం చేయటంలో టిడిపి ముందుంటుందన్నారు . తోపుడు బండ్లు అందుకున్న ఆ ఇద్దరు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొగంటి రామారావు, గన్నే నారాయణ ప్రసాద్ (అన్న) , మాజీ కార్పొరేటర్ ఎరుబోతు రమణ, యేర్నేని వేదవ్యాస్, మాదిగాని గురునాథం,పొన్నం రవి, ఆళ్ల మోహన్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతితో భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది

● ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పారిశ్రామిక దిగ్గజం మానవతా మూర్తి విలువలతో కూడిన వ్యాపారవేత్త రతన్ టాటా గారని, రతన్ టాటా మృతితో భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఎమ్మెల్యే కొండబాబు అన్నారు. కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి కొండబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన వ్యక్తి రతన్ టాటా ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందారని, గొప్ప మానవతా మూర్తి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని,తన సంపదలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని, ముఖ్యంగా కరోనా సమయములో భారీ విరాళం అందించారని, స్థిరమైన వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసి విలువలతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పరిచారని,వ్యాపార రంగంలో చెరగని ముద్ర వేశారని,దూర దృష్టితో ఆలోచించి వ్యాపార రంగంలో అడుగులు వేసి సక్సెస్ సాధించారని, ప్రపంచ వ్యాప్తంగా 100కు పైగా దేశాలలో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపచేసిన రతన్ టాటా ఎందరికో ప్రత్యక్షంగా పరోక్షంగా మరేందరికో ఉపాధికి కారకులయ్యారని, కష్టపడే తత్వం సేవా దృక్పథం ఆయన స్థాయిని పెంచాయిని, టాటా కంపెనీ అంటే ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించారని, రతన్ టాటా మృతి యావత్ భారతదేశాన్ని కదిలించిందని, భారతదేశం గొప్ప వ్యాపారవేత్తని మానవతా మూర్తిని కోల్పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు,డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, తుమ్మల రమేష్,ఒమ్మి బాలాజీ,గుమ్మల చిన్న, పిన్ పిన్నమరెడ్డి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188